ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



## పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -227 | పేజీలు - 12 వెల - 03/- | గురువారం 27 నవంబర్ 2025





# అదరగొట్టిన 'మాక్ అసెంబ్లీ'



**ఏపీ అసెంబ్లీలో అదరగొట్టిన విద్యార్థులు..**

**నిజమైన సభను తలపించిన 'మాక్ అసెంబ్లీ'**

**రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమరావతిలో 'మాక్ శాసనసభ'**



అమరావతి, **నవంబర్, 26,(రిపబ్లిక్ న్యూస్)**
చట్టాలు చేయడం ముఖ్యం కాదు, వాటిని పాటించడమే అత్యంత ప్రధానం. ప్రతిపక్షం లేవనెత్తిన సమస్యలకు ప్రభుత్వం నిర్మాణాత్మకంగా పరిష్కారం చూపినప్పుడే అది ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఈ స్ఫూర్తిని చాటుతూ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతిలోని రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ పాఠశాల శాసనసభ' ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. రాజ్యాంగ విలువలు, చట్టసభల కార్యకలాపాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వినూత్న ఆలోచనకు ఇది రూపం దాల్చిందిమిగతా 2లో...

# కృష్ణాజలాల కేటాయింపులపై పునఃసమీక్షకు అంగీకరించం


**కృష్ణా జలాలపై హక్కును వదులుకోబోమని చంద్రబాబు స్పష్టం**

**జలాల కేటాయింపులపై పునఃసమీక్షకు అంగీకరించేది లేదని వెల్లడి**

**కేంద్రం ముందు బలమైన వాదనలు వినిపించాలని అధికారులకు ఆదేశం**

**వరద జలాలను మాత్రం సామరస్యంగా పంచుకోవడానికి సిద్ధమని ప్రకటన**

**జలవనరుల శాఖ అధికారులతో సీఎం ఉన్నతస్థాయి సమీక్ష**



అమరావతి, **నవంబర్, 26,(రిపబ్లిక్ న్యూస్)**
కృష్ణా నదీ జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ హక్కులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదులుకునే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. జలాల కేటాయింపులపై ట్రైబ్యునల్ చేపట్టిన పునఃసమీక్షను అంగీకరించబోమని ఆయన తేల్చిచెప్పారు. అమరావతిలో జలవనరుల శాఖ అధికారులతో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై కేంద్రం వద్ద రాష్ట్ర వాదనలను బలంగా వినిపించాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. అయితే, వరదల సమయంలో వచ్చే నీటిని మాత్రం సామరస్యపూర్వక వాతావరణంలో పంచుకోవడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఇది తెలుగు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలకు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.

# నేటి నుంచి నామినేషన్లు




**పారదర్శకంగా సర్పంచ్ ఎన్నికలు**

**మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పకడ్బందీగా అమలు**

**అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు : ఎస్ఈసీ రాణికుముదిని**


# దూసుకొస్తున్న సెన్యార్ తుఫాన్

**తుపాన్‌గా బలపడిన తీవ్రవాయుగుండం.**

**ఏపీకి వర్ష సూచన.. పలు జిల్లాలకు అలర్ట్**

**మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని వార్నింగ్**

**తుపాను ప్రభావంతో పలు జిల్లాల్లో వర్షాలు**



అమరావతి, **నవంబర్, 26,(రిపబ్లిక్ న్యూస్)**
నైరుతి బంగాళాఖాతం, దక్షిణ శ్రీలంక, హిందూ మహాసముద్రం మీదుగా అల్పపీడనం కొనసాగుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఇది రాబోయే 12 గంటల్లో ఉత్తర- వాయువ్య దిశగామిగతా 2లో...

# నివాస ప్రాంతాల మధ్య మద్యం దుకాణాలా?

**విచ్చలవిడిగా మద్యం దుకాణాల ఏర్పాటు**

**ఇలాగైతే రాష్ట్రానికి కొత్త పేరు పెట్టాల్సి వస్తుంది**

**తెలంగాణ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు**



హైదరాబాద్, **నవంబర్, 26,(రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం దుకాణాలను ఏర్పాటు చేయడంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఇదే పరిస్థితి కొనసాగితే తెలంగాణ రాష్ట్రానికి కొత్త పేరుమిగతా 2లో...

# గ్రీవెన్స్ పై ఎమ్మెల్యేలు అలసత్వం

**23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులకు నోటీసులు**

**నారా లోకేష్ సంచలన నిర్ణయం**



అమరావతి, **నవంబర్, 26,(రిపబ్లిక్ న్యూస్)**
తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రటరీ, మంత్రి నారా లోకేశ్ జోనల్ కో-ఆర్డినేటర్లతో మంగళవారం మంగళగిరిలోని పార్టీ హెడ్‌క్వార్టర్స్‌లో సమావేశం నిర్వహించారు. పార్టీపై నిర్లక్ష్యం, కార్యకర్తలను పట్టించుకోని నేతలపై ఆగ్రహం వ్యక్తం చేసిన లోకేశ్, గ్రీవెన్స్ మీటింగులు నిర్వహించని 23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులకు ఫార్మల్ నోటీసులు జారీ చేయాలని జోనల్ ఇన్‌చార్జ్‌లకు ఆదేశించారు. మిగతా 2లో...

# చంద్రబాబుకు రైతుల ఉసురు తగులుతుంది

**కూటమి పాలనలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదన్న జగన్**

**టన్ను రూ.30 వేలు పలికిన అరటి ఇప్పుడు రూ.2 వేలకే పరిమితమైందని ఆవేదన**

**18 నెలల్లో రైతులకు ఒక్క రూపాయి ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వలేదని విమర్శ**



అమరావతి, **నవంబర్, 26,(రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్‌లో రైతుల పరిస్థితి దారుణంగా తయారైందని, కూటమి ప్రభుత్వ పాలనలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లభించడం లేదని వైసీపీ అధినేత జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా అరటి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. మిగతా 2లో...

# పరకామణి కేసులో సీఐడీ విచారణకు హాజరైన మాజీ ఏఈవో ధర్మారెడ్డి

**హైకోర్టు ఆదేశాలతో కేసును దర్యాప్తు చేస్తున్న సీఐడీ**



# ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం రాజ్యాంగం

**ఢిల్లీ సంవిధాన్ సదన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

**75వ భారత రాజ్యాంగ దినోత్సవ సభ**

**ఆయా భాషల్లో ప్రచురించిన రాజ్యాంగ డిజిటల్ వర్షన్ విడుదల**



న్యూఢిల్లీ : **నవంబర్, 26,(రిపబ్లిక్ న్యూస్)** భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం రాజ్యాంగమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. బుధవారం ఢిల్లీ సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్ వేదికగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేతృత్వంలో 75వ భారత రాజ్యాంగ దినోత్సవ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని మోడీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ విపక్ష నేత మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి కీలక ప్రసంగం చేశారు. కార్యక్రమానికి హాజరైన వారితో భారత రాజ్యాంగ ప్రవేశికను చదివించారు. తెలుగు, ఒడియా, అస్సామీస్, కాశ్మీరీ, బోడో,మిగతా 2లో...

# దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా అడుగులు

**కేంద్ర కేబినెట్ సంచలన నిర్ణయం**

**అరుదైన ఖనిజాల కోసం ప్రత్యేక చర్యలు**

**19,919 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఆమోదం**

**రెండు కీలక రైల్వే ప్రాజెక్టులకూ గ్రీన్ సిగ్నల్**

**కేబినెట్ నిర్ణయాలను వెల్లడించిన అశ్విని వైష్ణవ్**



**న్యూఢిల్లీ, నవంబర్, 26,(రిపబ్లిక్ న్యూస్)**
దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా కేంద్ర కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ ఒకేసారి నాలుగు ప్రధాన నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. దేశంలో అరుదైన-భూమి అయస్కాంతాల దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించడం అత్యంత ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది మోదీ సర్కార్. మిగతా 2లో...

# గ్రామాలకు పల్లెపండుగ 2.0

**రూ. 6787 కోట్లతో అభివృద్ధి**

**ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్**

**కేశనపల్లి కొబ్బరి రైతులతో పవన్ ముఖాముఖి**

**కోనసీమ కొబ్బరి రైతుల గొంతుకనవుతానని వ్యాఖ్య**

**సంక్రాంతి తర్వాత డ్రెయిన్ల సమస్యకు**

**శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ**



అమరావతి, **నవంబర్, 26,(రిపబ్లిక్ న్యూస్)**
'రాష్ట్రంలోని గ్రామాల ముఖచిత్రాన్ని సంపూర్ణంగా మార్చివేసే లక్ష్యంతో 'పల్లె పండగ 2.0' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామ'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా 4 వేల కిలోమీటర్ల రోడ్లు నిర్మించినట్లే, పల్లె పండగ 2.0లో రెండింతల అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా మిగతా 2లో...

# దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

అలాగే మహారాష్ట్ర-గుజరాత్ ప్రజలకు ప్రత్యేక బహుమతులు సహా మొత్తం రూ. 19,919 కోట్ల విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ నిర్ణయాలను ప్రకటించారు. అరుదైన భూమి అయస్కాంతాలతో పాటు, ప్రభుత్వం రెండు కీలక రైల్వే ప్రాజెక్టులను కూడా ఆమోదించింది. ముంబై సమీపంలోని బద్లాపూర్-కర్జాత్ లైన్, గుజరాత్‌లోని ద్వారకా లైన్ లకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలు దేశవ్యాప్తంగా కనెక్టివిటీ గురించి కేంద్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను తెలియజేస్తుంది. ఈ ప్రాజెక్టులు లక్షలాది మంది ప్రయాణికులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తాయి. ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తాయి. అత్యధిక బడ్జెట్ కలిగిన పూణే మెట్రోకు కేంద్రం రూ. 9,858 కోట్లు గ్రాంట్‌ను అందించనున్నారు. 32 కిలోమీటర్ల కొత్త లైన్ వేయడానికి వీలు కల్పించింది కేంద్రం. ఈ మార్గం ఖరడి నుండి ఖడక్వాస్లా వరకు, నల్ స్టాప్ నుండి మాణిక్ బాగ్ వరకు నడుస్తుంది. ఇది పూణే మెట్రో నెట్‌వర్క్‌ను 100 కిలోమీటర్లకు పైగా విస్తరిస్తుంది. ట్రాఫిక్ జామ్‌లతో ఇబ్బంది పడుతున్న పూణే నివాసితులకు ఇది ఒక పెద్ద ఉపశమనం. భవిష్యత్ సాంకేతికతను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం అరుదైన భూమి శాశ్వత మాగ్నెట్ (%=జూవీ%) పథకాన్ని ఆమోదించింది. దీని కోసం రూ. 7,280 కోట్ల బడ్జెట్ కేటాయించింది. భారతదేశంలో హైటెక్ మాగ్నెట్లను తయారు చేయడమే దీని లక్ష్యం. ఈ మాగ్నెట్లను ఎలక్ట్రిక్ వాహనాలు, మొబైల్ ఫోన్లలో ఉపయోగిస్తారు. ఈ కొత్త ప్రణాళిక భారతదేశంలో అరుదైన-భూమి అయస్కాంతాల ఉత్పత్తికి పూర్తి దేశీయ పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తుంది. ప్రస్తుతం, ఈ రంగంలో మనం ఇతర దేశాలపై ఆధారపడుతున్నాము. ఈ నిర్ణయం భారతదేశాన్ని స్వావలంబన చేస్తుంది. గుజరాత్ యాత్రికులకు కూడా కేంద్రం శుభవార్త తెలిపింది. ఓఖా నుండి కనాలస్ రైల్వే లైన్‌ను డబుల్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుకు రూ. 1,457 కోట్లు ఖర్చవుతుంది. 159 కిలోమీటర్ల పొడవైన ఈ లైన్ దేవభూమి ద్వారకకు ప్రయాణించే రైళ్ల సంఖ్యను పెంచుతుంది. ఈ లైన్‌ను రెట్టింపు చేయడం వల్ల సరుకు రవాణా రైళ్లు వేగంగా నడపడానికి వీలు కలుగుతుంది. ఇది ఈ ప్రాంత అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఈ నాలుగు నిర్ణయాల కోసం ప్రభుత్వం మొత్తం రూ. 19,919 కోట్లు ఖర్చు చేస్తోంది. ఇది ఒకే రోజులో తీసుకున్న ముఖ్యమైన నిర్ణయం. ఇది రైల్వే, మెట్రో ప్రాజెక్టులను పరిగణనలోకి తీసుకుంది కేంద్రం. రేర్ ఎర్త్ పథకం దేశ సాంకేతికతకు కొత్త దిశానిర్దేశం చేస్తుంది. ఈ ప్రాజెక్టులు సకాలంలో పూర్తవుతాయని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు.

# గ్రామాలకు పల్లెపండుగ 2.0

(మొదటి పేజీ తరువాయి)

13,326 గ్రామ పంచాయతీల పరిధిలో రూ.6,787 కోట్ల వ్యయంతో 53,382 అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం శివకోడులో పల్లె పండగ 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించారు. బహిరంగసభలో మాట్లాడారు. పల్లె పండగ విజయం ఇచ్చిన స్ఫూర్తిని కొనసాగిస్తూ పల్లె పండగ 2.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని పవన్ తెలిపారు. పల్లె పండగ 1.0 కార్యక్రమం ద్వారా రూ. 2,525 కోట్ల విలువైన పనులు టైం బౌండ్ విధానంలో పూర్తి చేశాం. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించాం. పాడి రైతుల కోసం 22,500 మినీ గోకులాలు ఏర్పాటు చేశాం. మూగజీవాల దప్పిక తీర్చడానికి 15 వేల నీటి తొట్టెలు నిర్మించాం. లక్షకు పైగా నీటి కుంటలు ఏర్పాటు చేశాం. ఇప్పుడు పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా రూ. 5,838 కోట్ల అంచనా వ్యయంతో 8,571 కిలోమీటర్ల కొత్త రహదారులు నిర్మిస్తున్నామని తెలిపారు. పాత రహదారులకు పునర్నిర్మాణం చేయబోతున్నాం. రూ. 375



కోట్ల వ్యయంతో 25 వేల మినీ గోకులాలు, రూ. 16 కోట్ల అంచనాతో 157 కమ్యూనిటీ గోకులాలు ఏర్పాటు చేస్తాం. రూ. 4 కోట్ల వ్యయంతో 58 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశాం. పంచాయతీల పరిధిలో రూ. 406 కోట్లతో 15 వేల కొత్త అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం. రూ.148 కోట్లతో డీపీఆర్సీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం చేయనున్నాం. వీటితోపాటు కోనసీమకు అదనంగా మరో రూ.100 కోట్లు నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనను ఒకసారి గుర్తు చేసుకుంటే గుంతలుపడ్డ రోడ్లు, మరమ్మతులు నోచుకోని కాలువలు, పాలనపై ప్రశ్నిస్తే పెట్టిన అక్రమ కేసులు గుర్తుకొస్తాయి. గత ప్రభుత్వం నుంచి మన ప్రభుత్వానికి వారసత్వంగా ఏదైనా వచ్చింది అంటే అవి అప్పులు, సమస్యలు మాత్రమే. గత ప్రభుత్వ హయాంలో నాయకుల దగ్గరకు వెళ్లి ఇది చేయండి అని అడిగే పరిస్థితి ఉండేది కాదు. మార్పు కావాలని యువత బలంగా తీసుకున్న నిర్ణయంతో ఈ రోజు ప్రభుత్వం మారిపోయింది. అభివృద్ధి పనులకు వేల కోట్లు ఖర్చు చేయగలుగుతున్నామనొ గుర్తుచేశారు. గత ప్రభుత్వంలా మేము దోచుకోవడం లేదు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం లేదు. సంక్షేమం పేరుతో అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడం లేదు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇస్తున్నాం. అభివృద్ధికి వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. పెన్షన్లు మీకంటే బలంగా ఇస్తున్నాం. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక తరహాలో ఇక్కడ విప్లవాలు వస్తాయని కొంతమంది నాయకులు కలలు కంటున్నారు. గత ప్రభుత్వం ఇంకో ఏడాది అధికారంలో ఉంటే అలాగే జరిగేది. కానీ అదృష్టవశాత్తు ఎలాంటి గొడవలు లేకుండానే ఓటు అనే ఆయుధంతో యువత ప్రభుత్వాన్నే మార్చేశారని అన్నారు.

# అదరగొట్టిన 'మాక్ అసెంబ్లీ'







నిజమైన అసెంబ్లీని తలపించేలా సాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ వాగ్ధాటితో, విషయ పరిజ్ఞానంతో అందరినీ ఆకట్టుకున్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల నుంచి 175 మంది విద్యార్థులను ఎంపిక చేసి ఈ మాక్ అసెంబ్లీని నిర్వహించారు. ఇందులో ముఖ్యమంత్రిగా ఎం. లీలా గౌతమ్, ప్రతిపక్ష నేతగా సౌమ్య, ఉపముఖ్యమంత్రిగా కోడి యోగి, విద్యాశాఖ మంత్రిగా చిన్మయి, స్పీకర్‌గా స్వాతి వ్యవహరించారు. సభాపతి ఎన్నిక నుంచి బిల్లుల ఆమోదం వరకు అన్ని ప్రక్రియలను విద్యార్థులే స్వయంగా నిర్వహించారు. అధికార, ప్రతిపక్షాల మధ్య వాదోపవాదాలు, సమస్యలపై చర్చలతో సభా కార్యక్రమాలు హోరాహోరీగా సాగాయి. ముందుగా ప్రొటెం స్పీకర్ ఆధ్వర్యంలో సభ ప్రారంభమైంది. జాతీయ గీతాలాపన అనంతరం స్పీకర్ ఎన్నిక ప్రక్రియ చేపట్టారు. కోడూరు ఎమ్మెల్యేగా ఉన్న విద్యార్థి కే. లోకేశ్వర్ రెడ్డి.. కుమారి స్వాతి పేరును స్పీకర్ పదవికి ప్రతిపాదించగా, మరో సభ్యుడు బి. అనిల్ కుమార్ బలపరిచారు. స్వాతి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించగానే, ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత ఆమెను గౌరవంగా స్పీకర్ కుర్చీ వద్దకు తోడ్కొని వెళ్లారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. స్పీకర్ అధికార, ప్రతిపక్షాలకు సమానమని, సభా నిర్వహణలో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రతిపక్ష నేత స్పందిస్తూ.. "ప్రభుత్వం మెజారిటీతో మా గొంతు నొక్కాలని చూస్తే, మీరే మాకు రక్షణగా నిలవాలి" అని కోరారు. దీనికి స్పీకర్ బదులిస్తూ.. "ఈ కుర్చీకి కుడి, ఎడమలు ఉండవు. కేవలం రాజ్యాంగం, సభా నియమాలు మాత్రమే ఉంటాయి. ప్రతిపక్షానికి తగిన సమయం ఇస్తాను. సభా గౌరవాన్ని కాపాడటం మనందరి బాధ్యత" అని స్పష్టం చేశారు. స్పీకర్ ఎన్నిక తర్వాత ప్రశ్నోత్తరాల సమయం, జీరో అవర్ నిర్వహించారు. వ్యవసాయం, విద్య, హోం, క్రీడలు, పట్టణాభివృద్ధి వంటి పలు శాఖలకు సంబంధించి సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులుగా ఉన్న విద్యార్థులు సమాధానాలు ఇచ్చారు. ముఖ్యంగా, విద్యార్థుల్లో మొబైల్ వ్యసనంపై ఈ ఏడాది ఎన్ని కేసులు నమోదయ్యాయనే ప్రశ్నకు, వందల్లో కేసులు నమోదయ్యాయని విద్యాశాఖ మంత్రి తెలిపారు. బాధితులకు కౌన్సిలింగ్ ఇస్తున్నామని, డీ-అడిక్షన్ సెంటర్ల ఏర్పాటు పరిశీలనలో ఉందని చెప్పారు. అయితే, మంత్రి సమాధానంపై ప్రతిపక్ష సభ్యుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ప్రభుత్వం వద్ద కచ్చితమైన లెక్కలు లేవు. మీరు పైలట్ సెంటర్లు తెరిచేలోగా విద్యార్థుల భవిష్యత్తు స్విచ్ ఆఫ్ అయిపోతుంది" అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. దీంతో సభలో కాసేపు గందరగోళం నెలకొంది. మంత్రి స్పందిస్తూ, "మేం విద్యార్థులను బాధితులుగా చూస్తున్నాం, మీరు అల్లరి మీద దృష్టిపెట్టారు" అంటూ బదులిచ్చారు. అనంతరం సభలో 'ఆంధ్రప్రదేశ్ పిల్లల ఆన్‌లైన్ భద్రత-సోషల్ మీడియా నియంత్రణ బిల్లు-2025', 'ఆంధ్రప్రదేశ్ విద్యార్థి పర్యావరణ పరిరక్షణ చట్టం-2025' అనే రెండు బిల్లులను ప్రవేశపెట్టారు. పర్యావరణ పరిరక్షణ బిల్లుపై ప్రతిపక్షం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటాలనే నిబంధన పిల్లలపై భారం మోపడమేనని ఆరోపిస్తూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి నిరసన తెలిపారు. స్పీకర్ ఎంతగా విజ్ఞప్తి చేసినా వారు వెనక్కి తగ్గకపోవడంతో మార్షల్స్‌ను పిలవాల్సి వచ్చింది. మార్షల్స్ రంగప్రవేశం చేసి ఆందోళన చేస్తున్న సభ్యులను సభ నుంచి బయటకు పంపించారు. అనంతరం మూజువాణి ఓటింగ్ ద్వారా రెండు బిల్లులకు సభ ఆమోదం తెలిపింది.

మాక్ అసెంబ్లీ ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు సభకు హాజరయ్యారు. పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'భారత రాజ్యాంగం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులతో కలిసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. మంత్రి నారా లోకేశ్ స్వయంగా విద్యార్థులకు శాసనసభ, శాసనమండలి హాళ్లను చూపించి, వాటి ప్రాముఖ్యతను వివరించారు. వారితో కలిసి భోజనం చేసి, ఫోటోలు దిగి వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ప్రజాస్వామ్య ప్రక్రియపై మరుపురాని అనుభూతిని అందించింది.

## ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం రాజ్యాంగం

(మొదటి పేజీ తరువాయి)

పంజాబీ, నేపాలీ, మరాఠీ, మళయాలం భాషల్లో ప్రచురించిన భారత రాజ్యాంగ గ్రంథం డిజిటల్ వర్షన్‌లను ఈ సందర్భంగా రాష్ట్రపతి విడుదల చేశారు. భారత్ కే సంవిధాన్ మే కళా ఔర్ కాలిగ్రఫీ శీర్షికతో ఒక స్మారక బుక్‌లెట్‌ను రిలీజ్ చేశారు.

**రాజ్యాంగంలో సామాజిక న్యాయానికి పెద్దపీట**

ప్రజల స్వాభి మానాన్ని కాపాడే ఎన్నో హక్కులను రాజ్యాంగం దేశ ప్రజలకు ఇచ్చిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. రాజ్యాంగం మనకు గొప్ప కర్తవ్య బోధ చేస్తోందని పేర్కొన్నారు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లడంలో రాజ్యాంగమే మార్గదర్శి అని ఆమె స్పష్టం చేశారు. శాసనాల్లో ఎన్ని మార్పులు చేసినా రాజ్యాంగానికి లోబడి ఉన్నామన్నారు. రాజ్యాంగంలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారని, అందులో భాగంగానే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను తీసుకొచ్చినట్టు రాష్ట్రపతి చెప్పారు. భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా ఎదగనుందని, ఆర్థిక ఏకీకరణలో భాగంగా జీఎస్టీ వ్యవస్థను తీసుకొచ్చామని అన్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం రాజ్యాంగం

(మొదటి పేజీ తరువాయి)

పెట్టాల్సి వస్తుందని సంచలన వ్యాఖ్యలు చేసింది. నివాస ప్రాంతాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. వివరాల్లోకి వెళ్తే.. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సత్యనారాయణ కాలనీలో నివాసాల మధ్య కొత్తగా మద్యం దుకాణం ఏర్పాటు చేయడాన్ని సవాల్ చేస్తూ స్థానికులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం ఈరోజు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేసింది. మద్యం దుకాణాల నియంత్రణపై తమకు పూర్తి అధికారాలు లేనప్పటికీ, ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకునే వరకు తాము ఆదేశాలు జారీ చేస్తామని స్పష్టం చేసింది. కనీసం రహదారిపైకి మద్యం దుకాణాలు కనిపించకుండా ఏర్పాటు చేయాలన్న ఆదేశాలను కూడా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరణ ఇవ్వాలని నాగారం మున్సిపల్, ఎక్సైజ్ శాఖ అధికారులతో పాటు సదరు మద్యం దుకాణం యజమానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

# దూసుకొస్తున్న సెన్యార్ తుఫాన్

(మొదటి పేజీ తరువాయి)

కదులుతూ తీవ్రఅల్పపీడనంగా మారే అవకాశం ఉందంది. ఆ తదుపరి 24 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వివరించింది. మలక్కా జలసంధి ప్రాంతంలో సెన్యార్ తుపాన్ గా బలపడిన తీవ్రవాయుగుండం. ఈ తుపానుకు 'సెన్యార్'గా నామకరణం చేశారు. 24 గంటల తర్వాత క్రమంగా బలహీనపడే అవకాశం ఉంది. విశాఖపట్నం, కొనసీమ, ఉత్తర తమిళనాడు ప్రాంతాల్లో 5 నుంచి 10 సెం.మీ. వర్షపాతం నమోదు కావొచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది. తమిళనాడులో పలు జిల్లాలకు అలర్ట్ ప్రకటించారు. మలక్కా జలసంధి ప్రాంతాల్లో తీవ్రవాయుగుండం కొనసాగుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతూ ఈరోజు తుపానుగా బలపడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతూ మరింత బలపడే అవకాశం ఉందని వెల్లడించింది. గురువారం నుంచి మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని హెచ్చరించింది. అల్పపీడనం, తుపాను ప్రభావంతో శనివారం నుంచి మంగళవారం వరకు (నవంబర్ 29 నుంచి డిసెంబర్ 2) కోస్తాంధ్ర, రాయలసీమలోని పలు జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా రైతులు అప్రమత్తమై వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వరి కోతలు జోరుగా సాగుతున్న క్రమంలో వెంటనే కుప్పలు వేసుకోవాలని విపత్తుల నిర్వహణ శాఖ సూచించింది. పండిన ధాన్యాన్ని తడవకుండా భద్రపరచుకోవాలని, తడిసిన గింజలు మొలకెత్తకుండా, నాణ్యత కోల్పోకుండా జాగ్రత్త పడాలి సూచించింది. రంగుమారకుండా ఉండేందుకు పూర్తిగా పట్టాలతో కప్పి ఉంచాలని అన్నదాతలకు సూచించింది.

# గ్రీవెన్స్ పై ఎమ్మెల్యేలు అలసత్వం

(మొదటి పేజీ తరువాయి) మంత్రులు, ఎమ్మెల్యేల్లో నిర్లక్ష్యం వద్దని నారా లోకేష్ స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలందరికీ న్యాయం చేయడం తన బాధ్యత అని స్పష్టం చేశారు. డిసెంబర్ 1 నుంచి పార్టీ శ్రేణులకు శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్టు ప్రకటించారు. అదే సమయంలో, 10 రోజుల్లో పార్టీ కమిటీల నియామకాలు పూర్తి చేయాలని, అంతకు ముందు అన్ని పెండింగ్ పోస్టులు భర్తీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొందరు నాయకులు కార్యకర్తలను, ప్రజలను విస్మరిస్తున్నారని లోకేష్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రీవెన్స్ డేస్ నిర్వహించకపోవడం, ప్రజా దర్బార్‌లు ఏర్పాటు చేయకపోవడం తీవ్రమైన నిర్లక్ష్యమన్నారు. ఇలాంటి 23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులు గుర్తించామని.. వారికి జోనల్ కో-ఆర్డినేటర్లు వెంటనే నోటీసులు జారీ చేయాలన్నారు. క్రమశిక్షణా చర్యలు తీసుకునే ముందు ఇది ముందస్తు హెచ్చరిక అని స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలు ఎక్కువ మంది మంగళగిరి ప్రజా దర్బార్‌కు రావడం ఎందుకని ప్రశ్నించిన లోకేశ్, ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలో వారాంతాపు గ్రీవెన్స్ మీటింగులు నిర్వహించాలని, మంత్రులు కూడా టీడీపీ కార్యాలయం గ్రీవెన్స్ సెషన్లలో పాల్గొనాలని సూచించారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టపడిన కార్యకర్తలను మరచిపోకూడదన్నారు. వారికి ప్రాధాన్యత, గౌరవం ఇవ్వడం మా బాధ్యత. ఈ బాధ్యతను తానే తీసుకుంటానన్నారు. అని చెప్పుకొచ్చారు. జోనల్ కో-ఆర్డినేటర్లు డిస్ట్రిక్ట్ ఇన్‌చార్జ్ మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి క్లస్టర్, యూనిట్, బూత్, కుటుంబ సాధికార సారథి కమిటీలతో సమావేశాలు నిర్వహించాలని, పెన్షన్ పంపిణీ స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమాలు, క్యాడర్ రివ్యూలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలపై వివరణాత్మక రిపోర్టులు సమర్పించాలని, నాయకత్వం రివ్యూ చేస్తుందని తెలిపారు. ప్రజల సమస్యలు నియోజకవర్గ స్థాయిలోనే పరిష్కారం కావాలని నారా లోకేష్ భావిస్తున్నారు. అయితే చాలా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదు. దాని వల్ల వివిధ ప్రాంతాల నుంచి తమ సమస్యలు చెప్పుకునేందుకు నారా లోకేష్ ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నప్పుడు వస్తున్నారు.

# చంద్రబాబుకు రైతుల ఉసురు తగులుతుంది

(మొదటి పేజీ తరువాయి)

ఈరోజు తన నియోజకవర్గ పర్యటనలో భాగంగా పులివెందుల సమీపంలోని బ్రాహ్మణపల్లెలో అరటి తోటలను పరిశీలించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జగన్ మీడియాతో మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ హయాంలో టన్ను అరటి ధర రూ.30 వేల వరకు పలికిందని గుర్తు చేశారు. అరటి ఎగుమతుల కోసం అనంతపురం-ఢిల్లీ, తాడిపత్రి-ముంబైకి ప్రత్యేక రైళ్లను కూడా నడిపామని, కానీ ఇప్పుడు టన్ను రూ.2 వేలకు కూడా కొనేవారు లేక పంట చెట్లపైనే మాగిపోతోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి రైతులపై ప్రేమ లేకపోవడం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. గత 18 నెలల కాలంలో రాష్ట్రంలో 16 సార్లు విపత్తులు సంభవించినా, రైతులకు ఒక్క రూపాయి కూడా ఇన్‌పుట్ సబ్సిడీ అందించలేదని జగన్ ఆరోపించారు. తమ హయాంలో సీజన్ ముగిసేలోపే పరిహారం అందించామని తెలిపారు. "వ్యవసాయం దండగ అని చంద్రబాబు నమ్ముతారు. అందుకే అన్నదాత సుఖీభవ హామీని నిలబెట్టుకోలేదు. రైతులు ఎరువులను సైతం బ్లాక్‌లో కొనుగోలు చేయాల్సిన పరిస్థితిని కల్పించారు" అని మండిపడ్డారు.

అరటి మాత్రమే కాకుండా మిర్చి, పసుపు, పొగాకు వంటి ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదని జగన్ పేర్కొన్నారు. చంద్రబాబుకు రైతుల ఉసురు తప్పకుండా తగులుతుందని, ఈ కూటమి ప్రభుత్వం త్వరలోనే బంగాళాఖాతంలో కలవడం ఖాయమని ఆయన హెచ్చరించారు.

# పరకామణి కేసులో సీఐడీ విచారణకు హాజరైన మాజీ ఏఈవో ధర్మారెడ్డి

**హైకోర్టు ఆదేశాలతో కేసును దర్యాప్తు చేస్తున్న సీఐడీ**

అమరావతి, **నవంబర్, 26,(రిపబ్లిక్ న్యూస్)** ): తిరుమల శ్రీవారి పరకామణి డాలర్ల చోరీ కేసు విచారణలో భాగంగా టీటీడీ మాజీ అదనపు ఈవో ధర్మారెడ్డి ఈరోజు సీఐడీ ఎదుట హాజరయ్యారు. విజయవాడలోని సీఐడీ ప్రధాన కార్యాలయంలో ఏడీజీ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలోని అధికారులు ఆయన్ను విచారిస్తున్నారు. ఈ కేసులో భాగంగానే టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని నిన్న సీఐడీ అధికారులు ప్రశ్నించిన విషయం తెలిసిందే. 2023 ఏప్రిల్ 7న తిరుమల పరకామణిలో 920 అమెరికన్ డాలర్లను సీనియర్ అసిస్టెంట్ రవికుమార్ చోరీ చేస్తూ పట్టుబడ్డారు. అప్పట్లో టీటీడీ విజిలెన్స్ విభాగంలో ఎస్పైగా ఉన్న సతీశ్ కుమార్ ఫిర్యాదుతో తిరుమల ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అదే ఏడాది మే 30న రవికుమార్‌పై చార్జ్‌షీట్ కూడా దాఖలు చేశారు. అయితే, తదనంతర పరిణామాల నేపథ్యంలో హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసు దర్యాప్తును సీఐడీ చేపట్టింది. డిసెంబర్ 2వ తేదీలోగా దర్యాప్తు నివేదికను సమర్పించాల్సి ఉంది. ఈ కేసులో అత్యంత కీలకమైన విషయం ఏమిటంటే, తొలుత ఫిర్యాదు చేసిన ఎస్పై సతీశ్ కుమార్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఈ కేసుకు సంబంధించి విచారణ కోసం రైలులో తిరుపతి వస్తుండగా, ఆయన రైల్వే ట్రాక్‌పై శవమై కనిపించడం ఇటీవల తీవ్ర కలకలం రేపింది. ఈ నేపథ్యంలో సీఐడీ విచారణలో పలువురు ఉన్నతాధికారులను ప్రశ్నిస్తుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది.ద

# నేటి నుంచినామినేషన్లు

హైదరాబాద్ **నవంబర్, 26,(రిపబ్లిక్ న్యూస్)**

గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలు పారదర్శకంగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్‌ఈసీ) రాణి కుముదిని ఆదేశించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలపై ఆమె బుధవారం జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీలు, సీనియర్ అధికారులతో హైదరాబాద్‌లోని తన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. సర్పంచ్ ఎన్నికల్లో పోలింగ్ స్టేషన్ల వారీగా చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ బాక్స్‌ల తరలింపునకు సంబంధించి రవాణా తదితర అంశాలపై వారికి పలు సూచనలు చేశారు. పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి శిక్షణ ఇచ్చిన అనంతరం నిబంధనల ప్రకారం పోలింగ్ స్టేషన్ల వారీగా కేటాయించాలని సూచించారు. నేటి నుంచి ప్రారంభం కానున్న మొదటి విడత ఎన్నికల ప్రక్రియలో భాగంగా.. నోటీసు జారీ, రిటర్నింగ్ అధికారిచే వార్డు, గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా ప్రదర్శనలో వివాదాలకు తావు లేకుండా చూసుకోవాలన్నారు. నామినేషన్ల స్వీకరణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. శాంతి భద్రతల విషయంలో ఉపేక్షించరాదనీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను పకడ్బందీగా అమలు చేయాలని పోలీసులను ఆదేశించారు. ముఖ్యంగా ఏజెన్సీ, ఇతర సమస్యాత్మక ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్నికలు, సజావుగా, స్వేచ్ఛగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమీక్షలో శాంతి భద్రతల డీజీ మహేశ్ భగవత్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ**

సర్పంచ్ ఎన్నికల మొదటి విడతకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ నేటి నుంచి ప్రారంభం కానుంది. ఉదయం గ్రామ పోలింగ్ అధికారి ఎన్నికల నోటీసు జారీ చేసిన తర్వాత వార్డు, గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితాను ప్రదర్శిస్తారు. అనంతరం ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా 4,236 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డులకు తొలి దశలో ఎన్నికలు జరగనున్నాయి.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# ఘనంగా 76వ రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెడదం

**- బహుజన సమైఖ్య సమితి అధ్యక్షులు అమ్రేష్**

**బిఎమ్మిగనూరు, నవంబర్, 26,(రిపబ్లిక్ న్యూస్ )** భారత రాజ్యాంగాన్ని స్వీకరించిన 76వ వార్షికోత్సవం సందర్భంగా, దేశం ఒక మైలురాయి క్షణాన్ని జరుపుకుంటుంది: తొమ్మిది భారతీయ భాషలలో రాజ్యాంగాన్ని విడుదల చేయడం, దేశవ్యాప్తంగా యువత నేతృత్వంలోని ప్రవేశిక రిలే మరియు రాజ్యాంగ అక్షరాస్యతను మరింతగా పెంచే లక్ష్యంతో అనేక కార్యక్రమాలు చేయడం ద్వారా దేశ ప్రగతి రాజ్యాంగ ఉనికి కాపాడుతుందని బహుజన సమైక్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రామతీర్థం అమరేష్ అన్నారు, పౌరులు, పాఠశాలలు మరియు పౌర సమాజ సమూహాలను మన వ్యవస్థాపక పత్రంలో పొందుపరచబడిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మరియు సోదరభావం యొక్క ప్రధాన విలువలకు తిరిగి కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. బహుభాషా రాజ్యాంగం ద్వారా అధికారిక గ్రంథం మలయాళం, మరాఠీ, నేపాలీ, పంజాబీ, బోడో, కాశ్మీరీ, తెలుగు,



ఒడియా మరియు అస్సామీలలో అందుబాటులో ఉంటుందని ఇది ప్రతి భారతీయుడికి రాజ్యాంగం అందుబాటులో ఉండేలా చేస్తుందన్నారు యువజన ప్రవేశిక రిలే ద్వారా 2.6 లక్షలకు పైగా పంచాయతీలు మరియు పాఠశాలలు ప్రవేశిక యొక్క సమకాలీకరణ పఠనంలో పాల్గొంటాయి, ఇది విద్యా మంత్రిత్వ శాఖ నిర్వహించే ప్రత్యక్ష వర్చువల్ కార్యక్రమంలో ముగుస్తుందన్నారు డిజిటల్ ప్రతిజ్ఞ ద్వారా పౌరులు మైగోవ్ పోర్టల్‌లో రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ"పై సంతకం చేయవచ్చు, ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టడానికి ఇప్పటికే ప్రతిజ్ఞ చేసిన లక్షలాది మందితో చేరవచ్చని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. రాజ్యాంగం గతానికి సంబంధించినది కాదుబీ ఇది ప్రతి భారతీయుడికి సజీవ వాగ్దానం. దీనిని మన మాతృభాషలలో అందుబాటులో ఉంచడం ద్వారా మరియు మన యువతకు సాధికారత కల్పించడం ద్వారా, ఈ వాగ్దానం తరతరాలుగా నిలిచి ఉండేలా చూసుకుంటామని అన్నారు బహుజన సమైఖ్య సమితి ( బి ఎస్ ఎస్ ) అనేది ఆంధ్రప్రదేశ్‌లోని అణగారిన వర్గాలలో సామాజిక న్యాయం, సమానత్వం మరియు రాజ్యాంగ అవగాహనను ప్రోత్సహించడానికి అంకితమైన ఒక నమోదిత పౌర సమాజ సంస్థ. అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బహుజన సమైక్య సమితి అనుబంధ సంఘాలైన ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, బహుజన సేన సమితి, మల్లయోధుల మాల మహానాడు మరియు వివిధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఆదోని జిల్లా కోసం సిఎం అపాయింట్మెంట్ ఇప్పించండి

**కరువు వలసలు తగ్గాలంటే ఆదోని జిల్లా చేయాల్సిందే**



**ఎమ్మిగనూరు, నవంబర్, 26,(రిపబ్లిక్ న్యూస్)** ఎమ్మిగనూరులోనే టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కా రెడ్డి గారిని ఆయన నివాసంలో ప్రజా విద్యార్థి సంఘాల నాయకులు గణేష్ ఖాజా బతకన్నా కృష్ణ రఘునాథ ఆఫ్రిద్ కలవడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కరువు వలసలు పోవాలంటే విద్య వైద్యం వ్యవసాయం అందాలంటే ఎమ్మిగనూరు మంత్రాలయం ఆదోని పత్తికొండ ఆలూరు నియోజకవర్గం కలిపి జిల్లా చేయాల్సిందే అని వారు అన్నారు ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి అపాయింట్మెంట్ ప్రజా సంఘాల నాయకులకు ఇప్పించాలని ఆయనను కోరడం జరిగింది దీనికి ఆయన స్పందిస్తూ కచ్చితంగా అతి త్వరలో అపాయింట్మెంట్ ఇప్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది

## ప్రమాద బాధితులకు భరోసా కల్పించిన ఎర్రకోట రాజీవ్ రెడ్డి.



**ఎమ్మిగనూరు, నవంబర్, 26,(రిపబ్లిక్ న్యూస్)** మండలం, మల్కాపురం గ్రామానికి చెందిన బోయ తిమ్మన్న మరియు హరిజన జాను ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ ఎర్రకోట రాజీవ్ రెడ్డి గారు, వెంటనే గ్రామానికి వెళ్లి వారిని పరామర్శించారు.బాధితుల ఇంటికి స్వయంగా వెళ్లి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పారు. కష్టకాలంలో అండగా ఉంటామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమలో ఎంపిపి కేశన, మల్కాపురం సర్పంచ్ దేవేంద్ర గౌడ,భీమన్న గౌడ,పెద్దయ్య,కడ్డివేళ్ల సర్పంచ్ రంగస్వామి,కాశీము,శ్రీరాముడు,బోయ కిష్టన్న,కృష్ణమూర్తి,బోయ సోమన్న,రాము మల్కాపురం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నలకు పెద్దపీట కూటమి ప్రభుత్వంలో

### ఎమ్మెల్యే డాక్టర్ జయ నాగేశ్వర్ రెడ్డి

**ఎమ్మిగనూరు, నవంబర్, 26(,రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు మండల పరిధిలోని మసీదపురం గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో గడప గడపకు వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పనితీరు పట్ల రైతుల అభిప్రాయాలను అడిగి



తెలుసుకున్నారు.అనంతరం రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, ప్రథమ చికిత్స కేంద్రం మరియు సచివాలయంతో పాటు రైతు సేవ కేంద్రాలను సందర్శించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్, అధికారులు, రైతులు, మహిళలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాగసముద్రం గ్రామంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు



**గుంతకల్ నవంబర్ 26( రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుంతకల్ మండలం నాగసముద్రం గ్రామంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా భారతీయ భీమ్ సేన ఉపాధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ రాజ్యాంగం గొప్పతనాన్ని దాని ప్రాధాన్యత గురించి వివరించారు ఈ కార్యక్రమంలో , నాగన్న, ఓబన్న, నాగేష్, ఓబులేష్, వన్నెల వీరాంజనేయులు ,బాల ఓబులేసు, వీరన్న, ఓబుళపతి, రామాంజనేయులు, రమేష్, రాజశేఖర్, ఆదినారాయణ, మహేష్,మల్లయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# లాభదాయకమైన పంటలు సాగు చేయండి

### పంట మార్పిడితో అధిక దిగుబడులు - కాలానికి అనుగుణంగా పంటల సాగు చేయాలి

### ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడి

**శ్రీ సత్యసాయి (బుక్కపట్నం), నవంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):** వ్యవసాయంలో లాభదాయకమైన పంటలు సాగు చేసి అదిక ఆదాయాన్ని పొందాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రైతులకు సూచించారు. బుక్కపట్నం మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పాల్గొన్నారు.



**డిమాండ్ ఉన్న పంటలు సాగు చేసుకోవాలి**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వర్షాభావ పరిస్థితుల వల్ల కరువు ప్రాంతంగా ఉన్న ఈ ప్రాంతానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో హంద్రీనివా ద్వారా కృష్ణాజిల్లాలు తీసుకురావడంతో అన్ని చెరువులు జలకళలాడు తున్నాయన్నారు. నీళ్లు ఉన్నప్పటికీ పంటకు సరైన గిట్టుబాటు ధరలు లేకపోవడం వ్యవసాయం భారంగా మారడం వల్ల రైతులు పంటల సాగుకు ఆసక్తి చూపడం లేదన్నారు. ఇలాంటి తరుణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాబోయే ఐదు సంవత్సరాలలో రైతును రాజుగా చేసేందుకు ఐదు సూత్రాలతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ఇందులో నీటి భద్రత ,డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్ ,ఫుడ్ ప్రాసెసింగ్ ,ప్రభుత్వం నుంచి మద్దతు వంటి వాటిపై రైతులకు కల్పించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రైతు సేవా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఏడాదికి రూ. 20 వేలను అన్నదాత సుఖీభవ సాయం కింద ఇప్పటికే రెండు విడుదలగా ఒకొక్క రైతుకు రూ .14 వేలు ఆర్థిక సహాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. రైతులు కాలానికి తగ్గట్టుగా డిమాండ్ ఉన్న పంటలు సాగు చేసుకోవాలని కోరారు.వ్యవసాయంలో భారీగా ఖర్చులు తగ్గించుకునేందుకు ఆదాయాన్ని పెంపొందించుకునేలా నూతన టెక్నాలజీని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా ప్రతి రైతు పాడి పశువులు, కోళ్ల పరిశ్రమ, పొట్టేళ్ల పెంపకం వంటి జీవనోపాదులను పెంపొందించుకోవాలని కోరారు.

**రైతులకు వ్యవసాయ పండుగ**

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, గత వైసిపి పాలనలో వ్యవసాయాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే రైతులకు వ్యవసాయాన్ని పండుగ చేయాలనే సంకల్పంతో అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం చేపడుతోందని తెలిపారు. ఇప్పటికే అన్నదాత సుఖీభవ ద్వారా రెండు విడుదలగా రైతుల ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ.14 వేలు చొప్పున నిధులు జమ చేసినట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో అన్ని చెరువులకు కృష్ణ జలాలు అందించి, రైతే రాజు చేయాలనే దృఢ సంకల్పంతో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాము నాయక్ మండల వ్యవసాయ అధికారి నటరాజ్, మండల ప్రజా ప్రతినిధులు చెన్నకృష్ణ , యశోద ,శ్రీనివాసులు ,మండల టిడిపి కన్వీనర్ మల్లి రెడ్డి, గంగాధర్,బాలు, దాసరి శ్రీనివాసులు , మంజు, వెంకట సుబ్బారెడ్డి వెంకటనారాయణ రెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పెద్దరాసు నాగభూషణం కుటుంబాన్ని పరామర్శించిన పల్లె సింధూర రెడ్డి, పల్లె రఘునాథ్ రెడ్డి**

బుక్కపట్నంలో బుధవారం మృతి చెందిన పేదరాసు నాగభూషణం కుటుంబాన్ని పల్లె సింధూర రెడ్డి పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. పేదరాసు నాగభూషణం భౌతికయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్ని విధాలుగా ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పేదరాసు నాగభూషణం మృతి చెందడం అత్యంత బాధాకరమని ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.


# లేబర్ కోడ్లు రద్దు చేసిన కొరకు ఉద్యమిస్తాం


**ఎమ్మిగనూరు, నవంబర్, 26,(రిపబ్లిక్ న్యూస్)**
సిఐటియు ఎఐటియుసి ఐఎఫ్టియు కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా ఎమ్మిగనూరు మండల కేంద్రంలో సోమప్ప సర్కిల్ నందు కార్మిక సంఘాలు నిరసన వ్యక్తం చేశాయి ఈ కార్యక్రమానికి సిఐటియు మండల కార్యదర్శి బి రాముడు ఏఐ టియుసి తాలూకా నాయకులు కే తిమ్మ గురుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐటియు ఐఎఫ్టియు జిల్లా నాయకులు పి గోవిందు ఎస్ రాజు మాట్లాడుతూ స్వాతంత్రం రాకముందు భారతదేశంలో కార్మికులు విరోచిత పోరాటాలు ద్వారా 29 రకాల కార్మిక చట్టాలు సాధించుకున్నారని 1920లో కార్మిక సంఘం ఏర్పాటు అయితే 1926లో బ్రిటిష్ ప్రభుత్వం కార్మిక సంఘాల గుర్తింపునిచ్చిందని గుర్తింపు 19 48 లో కనీస వేతనం చట్టం 1965లో బోనస్ చట్టం బోనస 19 61 లో సమాన




పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రసూతి ప్రయోజనాల కల్పించాలని 1972లో గ్రాజువిటీ చెల్లింపుల చట్టం 1970లో కాంట్రాక్టు కార్మికుల రెగ్యులర్ చేయాలని బిల్డింగ్ కార్మికుల సెస్సు చట్టం 1996లో తదితర 29 రకాల చట్టాలు ఉద్యోగులు కార్మికులు నేటి వరకు అందుతున్నాయని తెలిపారు బిజెపి ప్రభుత్వం కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా కార్పొరేట్లకు కార్మికులను బానిసలుగా అప్పగించడానికి నాలుగు లేబరు కోడ్లను నవంబర్ 21 నుంచి అమలు చేయాలని భారతదేశంలో చట్ట రూపంలో లేకుండా కార్మిక వర్గాన్ని ఉద్యోగ వర్గాన్ని మోసం చేసే విధంగా బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక ఉద్యోగ వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని కార్మిక సంఘాలు కార్మికులు డిమాండ్ చేశాయి ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు ఏఐటీయూసీ ఐ ఎఫ్ టి యు ఏఐకేఎస్ నాయకులు యు రమేష్ కే ఇస్మాయిల్ బి కేసన్న టి భీమన్న గోరు భాష బి బి మునీంద్ర బి.గోపాల్ ఉరుకుందు బసవరాజు మారేష్ గిడ్డయ్య నబి షేర్ ఏం అబ్దుల్లా బి రంగన్న కార్మికులు పాల్గొన్నారు

## శ్రీ మసినేని ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు,





**గుత్తి నవంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలానికి చెందిన శ్రీ మసినేని ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నవంబర్ 26 న రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ప్రముఖ న్యాయవాది శ్రీ రామ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ "రాజ్యాంగం లోని కొన్ని సెక్షన్స్ గురించి,మన నిత్యజీవితంలో చట్టాలు యొక్క ప్రాముఖ్యత గురించి క్లుప్తంగా వివరించారు.బాల కార్మికులు,బాల్య వివాహాలు,వీటి గురించి చట్టం పట్ల మన దృష్టికోణం ఇలావుండాలి " అని వారు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.
వేడుకల్లో భాగంగా, పాఠశాలలో డ్రాయింగ్ పోటీ,క్విజ్ పోటీ మరియు మాక్ అసెంబ్లీ వంటి వివిధ కార్యకలాపాలను నిర్వహించారు , ఇవన్నీ విద్యార్థులకు రాజ్యాంగ విలువలు, హక్కులు మరియు విధుల గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో ఉన్నాయి. ఈ ఆకర్షణీయమైన కార్యక్రమాల ద్వారా విద్యార్థులు తమ ప్రతిభ, జ్ఞానం మరియు నాయకత్వ నైపుణ్యాలను ప్రదర్శించారు. ముఖ్య అతిథి మరియు పాఠశాల యాజమాన్యం ప్రశంసలతో కార్యక్రమం ముగిసింది, విద్యార్థులు రాజ్యాంగ సూత్రాలను నిలబెట్టుకోవాలని మరియు దేశానికి బాధ్యతాయుతమైన పౌరులుగా మారాలని ప్రోత్సహించారు.
ఈ సందర్భంగా శ్రీ మసినేని ఈఎం పాఠశాల కరస్పాండెంట్ శ్రీ మసినేని అమరేంద్ర శ్రీమతి మసినేని స్వాతి ప్రధానోపాధ్యాయులు శ్రీ కళ్యాణం శంకర్ , స్కూల్ ఇన్‌ఛార్జులు శ్రీ జొన్న పవన్ కె. చంద్రశేఖర్ రెడ్డి సోషల్ డిపార్టుమెంట్ మనోజ్ కుమార్,స్వప్న, సాయి,కళావతి,ఇంగ్లీష్ టీచర్ మాధవి మరియు పాఠశాల సిబ్బంది కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు.

# యువతకు ఉద్యోగాల కల్పన -జాబ్ మేళా విజయవంతం

## మంత్రి ఇంచార్జ్ హరీష్ బాబు



**శ్రీ సత్యసాయి ధర్మవరం, నవంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జాబ్ మేళాలో 10 కంపెనీల ప్రతినిధులు పాల్గొనగా మొత్తం 193 మంది యువతీ యువకులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. వారిలో 81 మంది వివిధ కంపెనీలకు ఎంపిక అయ్యారు. ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు ప్రశంసా పత్రాలు అందజేశారు.

**ఉద్యోగాలు లేక యువత గంజాయికి అలవాటు పడ్డారు**

ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ

ధర్మవరం నియోజకవర్గంలో గత ప్రభుత్వ పాలనలో యువతకు భవిష్యత్ ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో అనేక మంది యువకులు గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు బానిసలై సమాజానికి దూరమవుతున్న పరిస్థితి నెలకొందన్నారు. యువతను సరైన దారిలో నడిపి, వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికితీసి, ఉపాధి అవకాశాలతో వారి జీవితాలను సక్రమ దిశలో నడిపించాలనే ఉద్దేశంతోనే ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం జాబ్ మేళాలపై ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. 2024%-%2025 సంవత్సరాలలో ఇప్పటికే ఏడుసార్లు జాబ్ మేళాలు నిర్వహించి దాదాపు 1700 మందికి పైగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించినట్లు వివరించారు.మంత్రి సత్య కుమార్ వైద్యం, ఆరోగ్యం
రంగంలోనే కాకుండా, యువత ఉపాధి అవకాశాల పెంపుపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, ప్రతి యువకుడు తన కాళ్లపై నిలబడి కుటుంబానికి బలం కావాలన్నదే ఆయన సంకల్పమని హరీష్ బాబు స్పష్టం చేశారు. ఈ సంకల్పానికి అనుగుణంగా మంత్రి వారి సుపత్రిక పేరుమీద నడుస్తున్న సంస్కృతి సేవా సమితి ద్వారా 2025లో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు 100కు పైగా కంపెనీలు హాజరై, 3 వేలకు పైగా యువత పాల్గొనగా వారిలో 2000 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు.

**బహుళ జాతీయ కంపెనీలతో మరో మెగా జాబ్ మేళా**

అలాగే సెప్టెంబర్ 16 న సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ సహకారంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శిక్షణ అర్హత పరీక్ష నిర్వహించబడిందని తెలిపారు. ఈ పరీక్షకు హాజరైన 120 మంది విద్యార్థుల్లో ప్రతిభ ఆధారంగా ఎంపికైన 12 మందికి ఉచితంగా బ్యాంకింగ్ శిక్షణ పొందే అవకాశం కల్పించామన్నారు. త్వరలోనే రెండో విడతలో దాదాపు 150 బహుళ జాతీయ కంపెనీలతో మరో మెగా జాబ్ మేళా నిర్వహించి నియోజకవర్గ యువతకు మరింత ఉపాధి అవకాశాలు అందించేందుకు మంత్రి సత్య కుమార్ ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని హరీష్ బాబు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి హరిక్రిష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు, ఏపి స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సిబ్బంది, సీడాప్ సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# స్త్రీ,పురుష సమానత్వం పై ప్రతిజ్ఞ కార్యక్రమం అధికారుల ఆధ్వర్యంలో అవగాహన





**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 26, (రిపబ్లిక్ న్యూస్)**
బుధవారం నాడు,ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం యందు స్త్రీ పురుష సమానత్వం పై పొదుపు లక్ష్మి సభ్యులకు,సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించి వారి చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగినది, అందులో భాగంగా స్త్రీలకు తగిన గౌరవం ఇవ్వాలని,వారి హక్కుల కోసం నిలబడాలని,మహిళలు వారి హక్కుల పొందేందుకు సహాయం చేయాలని,సురక్షిత వాతావరణాన్ని కల్పించాలని మహిళలకు అండగా ఉండవలెనని,ఏ హింసను ప్రయోగించము అని పురుషుల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగినది.అలాగే కూతురైన కొడుకు అయినా ఇద్దరికీ పుట్టినరోజు వేడుకలు చేసుకుంటామని, ఇద్దరికీ సమాన విద్య, ఎదుగుదల కోసమో సమాన అవకాశాలు కల్పిస్తామని, బాల్య బలవంతపు వివాహాలకు వ్యతిరేకిస్తామని కొడుకులకు మహిళలను గౌరవించడం పై అవగాహన కల్పిస్తామని ఆస్తి కూతురు కొడుకులకు సమానంగా హక్కులు కల్పిస్తామని బలహీనులు మరియు పేదలకు అండగా ఉంటామని స్త్రీల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో ఓర్వకల్లు ఎస్సై సునీల్ కుమార్ , మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో నాగ అనసూయ, ఏపిఎం శ్రీనివాసులు మరియు వెంకటరామిరెడ్డి పాల్గొనడం జరిగినది

# ఏపి పారిశ్రామికీకరణలో ఏపీఐఐసీ కీలక పాత్ర

## ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

### ఏపీఐఐసీ డైరెక్టర్ గా నియమితులైన చల్లా లక్ష్మి ప్రసాద్ కు శుభాకాంక్షలు



**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):**
కూటమి ప్రభుత్వంలో ఏపీఐఐసీ గతం కంటే భిన్నంగా పనిచేస్తోందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. విజయవాడలో బుధవారం రోజు ఏపీఐఐసీ సభ్యుల ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ఏపీఐఏసి చైర్మెన్ మంతెన రామరాజు, ఎమ్మెల్యేలు దగ్గుపాటి, ఎంఎస్ రాజు, ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, రాంభూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతపురం నుంచి ఏపీఐఐసీ డైరెక్టర్ గా నియమితులైన చల్లా లక్ష్మి ప్రసాద్ తో ఇతర డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీప్రసాద్ తో పాటు ఇతర సభ్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు తెలియజేశారు. గత ప్రభుత్వ నిర్వాకం వలన ఏపీఐఐసీ సేకరించిన భూములు నిరూపియోగంగా మారిపోయాయన్నారు. గత ఐదేళ్లలో ఒక పరిశ్రమ కూడా రాష్ట్రానికి వచ్చిన దాఖలాలు లేవన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పారిశ్రామికీకరణలో ఏపీఐఐసీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. రానున్న రోజుల్లో ఏపీఐఐసి మరింత మెరుగ్గా పనిచేసేలా కృషి చేయాలని నూతన సభ్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. ఏపీఐఐసీ చైర్మన్, సభ్యులు దగ్గుపాటి ప్రసాద్ ను ఘనంగా సత్కరించారు.

# ఉప్పలపాడు ఉయ్యాలవాడ గ్రామాల రైతులతో సమావేశం అయినా జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 26, (రిపబ్లిక్ న్యూస్)**
బుధవారం నాడు,ఒర్వకల్ మండలం %-% ఉయ్యాలవాడ, ఉప్పలపాడు గ్రామాల రైతులు సమావేశమయ్యారు. బుధవారం కర్నూలు జిల్లా కలెక్టర్ డా,ఏ,సిరి ఓర్వకల్లు మండలంలోని ఉయ్యాలవాడ మరియు ఉప్పలపాడు గ్రామాలను సందర్శించారు. ఉయ్యాలవాడ గ్రామంలో మహిళా సాగుదారు జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ విధానంలో సాగు చేసిన, %A%-గ్రేడ్ పల్స్ మోడల్ కింద ఉన్న వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించారు. అదేవిధంగా రబీ డ్రై%-%సోయింగ్ ప్లాట్‌ను కూడా మేడమ్ సందర్శించారు. తర్వాత మొక్కజొన్న పరిశీలించి, మక్కజొన్న కొనుగోలుదారులతో మరియు మక్కజొన్న పంట సాగు చేస్తున్న రైతులతో మేడమ్ మాట్లాడారు. తర్వాత నిర్వహించిన గ్రామసభలో కలెక్టర్ మేడమ్ నవంబర్ 26న జరగనున్న సంవిధాన దినోత్సవం ప్రతిజ్ఞ మరియు సీఎం సందేశాన్ని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో %ADA% కర్నూలు రైతన్న మీకోసం కార్యక్రమంలోని ఐదు కీలక సూత్రాలను సంక్షిప్తంగా వివరించారు. అనంతరం %JDA% మేడమ్ సంబంధిత వ్యవసాయ కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. రైతు మీకోసం ఇంటింటికీ సర్వేలో కలెక్టర్ డా ,ఏ, సిరి,పాల్గొన్నారు.

# బీఎస్పీ పార్టీ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు






**గుత్తినవంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్ )**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణము నందు భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్ద ఎత్తున అంబేద్కర్కి పూలమాలలతో 76వ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది మరి ఈ రాజ్యాంగం నవంబర్ 26 1949లో అమలులోకి వచ్చిన దినము 76 సంవత్సరాలు అవుతున్న భారత దేశంలో రాష్ట్రాలలో రాజ్యాంగాన్ని అమలు పరచడంలో చిత్తశుద్ధి లోపిస్తుంది ఈరోజు భారతదేశంలో అన్ని మతాలు అన్ని కులాలు ప్రశాంతంగా జీవిస్తున్నాయంటే రాజ్యాంగం ఘనతని నాయకులు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బీఎస్పీ పార్టీ ఎంఆర్పిఎస్ ఇతర రాజకీయ పార్టీలు పాల్గొనడం జరిగింది బీఎస్పీ పార్టీ నాయకుడు గద్దల నాగభూషణం సిపిఐ మండల కార్యదర్శి జి రామదాస్ బీఎస్పీ పార్టీ నాయకుడు విజయ్ రామాంజనేయులు కొండయ్య రమేష్ నియోజకవర్గ నాయకులు రమేష్ సహాయ కార్యదర్శిలు వెంకట్రాముడు నరసింహయ్య మధుసూదన్ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నాయకులు అడవి రాముడు కత్తికొండ శివ అబ్బే దొడ్డి లాలప్ప రావు ఏఐటియుసి ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఆర్బి రామంజి రజాక్ మహమ్మద్ షఫీ డానియల్ ఆర్ఎస్ భాష బెస్తగిరి శివకుమార్ గోపాల్ తదిరులు పాల్గొన్నారు

# రాజ్యాంగ దినోత్సవ వజ్రోత్సవాలు

## రాజ్యాంగంపై సంపూర్ణ అవగాహన కల్పించాలి




**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 26, (రిపబ్లిక్ న్యూస్):**
నగరంలో రాజ్యాంగ దినోత్సవ వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించారు. బుధవారం ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రాజ్యాంగ దినోత్సవ వేడుకలలో భాగంగా ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు ,ఐక్యవేదిక జిల్లా నాయకులు కే.అల్తాఫ్ ,ఎం. సాంబశివుడు ,టీవీ రెడ్డి, విద్యావంతుల వేదిక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ ప్రజలలో సంపూర్ణ అవగాహన కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమైనాయని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కే. అల్తాఫ్ పేర్కొన్నారు.

**ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని డిమాండ్**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరుడికి స్వేచ్ఛ ,సౌభ్రతత్వం కల్పిస్తుందన్నారు. కానీ రాజ్యాంగం సక్రమంగా అమలు కాకపోవడం చేత ప్రజాస్వామ్యం బలహీన పడుతున్నదని వారు తెలియజేశారు. అధికారం ,డబ్బు ఉన్న వారికే చట్టాలు చుట్టాలుగా పనిచేస్తాయని,రాజ్యాంగంపై ప్రజలలో సంపూర్ణ అవగాహన కల్పిస్తూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో విలువలు నశించిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమ నాయకులు షామీర్, చిన్న బసయ్య ,టిఎన్ రసూల్, సిబి ప్రసాద్ , డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి , ప్రముఖ కవులు రియాజుద్దీన్ , ప్రేమ్ కుమార్, కె.ఎల్.యన్.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి

## మాక్ అసెంబ్లీకి ఎంపికైన విద్యార్థులకు ప్రోత్సాహం సమస్యలు, సూచనలు తెలుసుకున్న కలెక్టర్ ఏ. సిరి







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 26)**
రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో 'మాటామంతి' కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి బుధవారం తన చాంబర్‌లో నిర్వహించారు. మాక్ అసెంబ్లీకి ఎంపికైన విద్యార్థులతో ఆమె వాత్సల్యంగా మాట్లాడి, రాజ్యాంగంపై వారి అవగాహన, ప్రజాస్వామ్య పరిరక్షణలో యువత పాత్రపై పలు ప్రశ్నలు అడిగి ప్రోత్సహించారు.కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు ధైర్యంగా, స్పష్టంగా సమాధానాలు ఇచ్చారు. వారు చదువుతున్న పాఠశాలల్లో ఉన్న సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారంపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. పాఠ్యాంశాల బోధన విధానం, 10వ తరగతి పరీక్షల కోసం విద్యార్థులు అనుసరించాల్సిన పద్ధతులపై మార్గదర్శకాలు సూచించారు. కార్యక్రమం తరువాత విద్యార్థులకు మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. శ్యామ్యూల్ పాల్ హాజరయ్యారు.

# నందిగామ రైతుపేటలో అంగరంగ వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వర కళ్యాణ మహోత్సవం






**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ రైతుపేటలోని సుబ్రహ్మణ్యేశ్వర ఎస్టేట్ కాలనీలో బుధవారం ఉదయం 9 గంటలకు శ్రీ వల్లి%-%దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది.

దేవాలయ ప్రధాన అర్చకులు లక్ష్మణాచార్యులు, పండితులు ఫణికుమార్, వెంకటాచార్యులు, కోదండ రామాచార్యులు, యోగానందాచార్యులు, కేశవాచారి, శ్రీనివాస్, మణికంఠలు వేద మంత్రోచ్చారణలతో భక్తులను ఆశీర్వదించారు.

స్వామివారి నామస్మరణలు "నమో సుబ్రహ్మణ్యేశ్వర"తో ప్రాంతమంతా మార్మోగిపోగా, భక్తుల జయజయధ్వానాల మధ్య కళ్యాణం కనుల పండుగగా కొనసాగింది.

కళ్యాణం అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున హాజరై సుబ్రహ్మణ్య ప్రసాదాన్ని స్వీకరించారు.

ప్రాంతంలో ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసు సిబ్బంది వ్యవస్థాపకంగా పనిచేశారని దేవాలయ కమిటీ ధన్యవాదాలు తెలిపింది.

# అనాసాగరం పొలాల రహదారి దెబ్బతిని రైతులకు నానా ఇబ్బందులు

### ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు జనసేన బద్రి వినతి




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, నవంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్)**
అనాసాగరం గ్రామ పరిధిలోని వందల ఎకరాల మాగాణి పొలాలకు వెళ్లే ప్రధాన రహదారి రైతులకు తలనొప్పిగా మారింది. ఇటీవల కురిసిన అకాల వర్షాల ప్రభావంతో రహదారి గుంతల మయం అవడంతో రోజూ వందలాది మంది రైతులు, వ్యవసాయ కూలీలు, ట్రాక్టర్ వాహనదారులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. పంట దిగుబడి సమయం సమీపిస్తుండటంతో పండిన పంటను ఇంటికి తరలించడంలో పెద్ద సమస్యలు తలెత్తే అవకాశ ముందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతుల ఈ సమస్యను గమనించిన నందిగామ జనసేన నాయకుడు కొట్టె బద్రి, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మరియు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం బోర్డు మెంబర్ తంబళ్ళపల్లి రమాదేవి ఆదేశాల మేరకు గ్రామ రైతులను ఏకం చేసి సంతకాల సేకరణ నిర్వహించారు. అనంతరం రైతాంగ ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను కలసి రహదారి దుస్థితిని వివరించి, తక్షణ పరిష్కారం కోసం అర్జీ అందజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొట్టె బద్రి, నల్లగొండ మురళీ కృష్ణ, టీడీపీనాయకులు దుగ్గిదేవి గోపి కృష్ణ, గ్రామ పెద్దలు, కూలీలు, రైతులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# "చంద్రబాబు సమక్షంలో తంగిరాల సౌమ్య విజ్ఞప్తులు : నియోజకవర్గ అభివృద్ధికి కీలక నిర్ణయాలు"

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్)**
వెలగపూడి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, మంగళవారం నాడు వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సమావేశంలో సౌమ్య, తమ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పలు కీలక విషయాలు ముందుంచారు.

**కీలక అంశాలు:**

1. వేదాద్రి కంచెల ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ: సౌమ్య, వేదాద్రి కంచెల ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పునరుద్ధరిం చాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.
2. బ్రిడ్జిల నిర్మాణం: ఏనుగుగడ్డ వాగుల కింద, వీరులపాడు మండలం చెన్నారావుపాలెం, కంచికచర్ల మండలం గొట్టుముక్కల, పరిటాల గ్రామాల్లో నూతన బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని కోరారు. అదేవిధంగా, వరదల సమయంలో కంచికచర్ల మండలంలోని



చెవిటికల్లు గ్రామం వద్ద ఐదు నుంచి ఆరు గ్రామాల ను కలుపుకునే లక్ష్మయ్య వాగుపై బ్రిడ్జి నిర్మాణాన్ని తక్షణమే ప్రారంభించాలనీ విజ్ఞప్తి చేశారు.

3. రైతుల సమస్యల పరిష్కారం: సౌమ్య, పెసలు, మొక్కజొన్న రైతుల సమస్యలను చర్చిస్తూ, మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా రైతుల పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, అడవి ఆవుల సమస్యను పరిష్కరించేందుకు



తగిన చర్యలు తీసుకోవాలని సీఎం కు తెలియజేశారు.

**ముఖ్యమంత్రిస్పందన:**
ఈ అంశాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందిస్తూ, అభివృద్ధి పనులు వేగవంతం చేయడమే కాకుండా, రైతుల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ భేటీతో నియోజక వర్గ అభివృద్ధికి సంబంధించి ముఖ్యమైన పరిణామాలు గమనించబడినాయి.

# ఏ.మల్లవరంలో ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి





**కాకినాడ జిల్లా నవంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్)** గొల్లప్రోలు మండలం ఏ మల్లవరంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త భాస్కర్ రెడ్డి మాటలాడుతూ పూర్వీకుల నుండి వస్తున్న ఈ ఆలయానికి ప్రత్యేకత ఉందని అన్నారు19962 ఈ ఆలయ ప్రాంగణంలో నాగ సర్పం గ్రామస్తులకు ప్రత్యేక కల్పిస్తూ దర్శనమిచ్చేదని అందువల్లే ఈ ఆలయానికి భక్తుల అధిక సంఖ్యలో తరలి రావడంతో పాటు వివాహిత మహిళలకు సంతాన ప్రాప్తి లేని వాళ్లకు ఈ ఆలయ ప్రాంగణంలో ఒకరోజు పాటు నిద్దరించినట్లయితే కచ్చితంగా సంతాన ప్రాప్తి కలుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# సాగును లాభసాటిగా మార్చేందుకే రైతన్న మీకోసం

### - ఏవో పవన్ కుమార్..



**బండి ఆత్మకూరు, నవంబర్ 26 ,(రిపబ్లిక్ న్యూస్):-** సాగును లాభసాటిగా మార్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని పెద్దదేవలాపురం, భోజనం, నారాయణపురం, బరకల కాలనీ గ్రామాల్లో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ఇన్చార్జి ముమ్మడి నాగ కృష్ణారెడ్డి, ఆ పార్టీ ముఖ్య నాయకులు కంచర్ల సురేష్ రెడ్డి, కంచర్ల మనోహర్ చౌదరి, కొరకంచి శంకర్, సాగునీటి సంఘం చైర్మన్ మద్దినేని శంకర్, కృష్ణ నాయక్, సంత జూటూరు సొసైటీ సీఈఓ గోపాల్, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతన్నలకు సాగును లాభసాటిగా మార్చడమే లక్ష్యంగా నవంబర్ నెల 24 నుంచి 'రైతన్నా మీ కోసం' అనే కార్యక్రమాన్ని వారం పాటు నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధులు అన్నదాతల చెంతకు వెళ్లి పురుగుమందుల వాడకంతో నష్టాలు, నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు ధర పై రైతులకు వివరించారు. వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడానికి ఐదు అంశాల వ్యూహంపై వారికి అవగాహన కల్పించామన్నారు. వ్యవసాయాన్ని సాంకేతికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా అన్నదాత సుఖీభవ- ప్రధానమంత్రి కిసాన్ పథకం కింద రెండు విడతలుగా ఇప్పటికే ప్రతి రైతు కుటుంబానికి 7000 ఒక విడతగాను రెండు విడతల్లో 14000 జమ చేసిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వెటర్నరీ ఏడి వెంకటేశ్వర్లు, వీఆర్వో ఈశ్వర్, వ్యవసాయ విస్తరణ సిబ్బంది రామకృష్ణ, చక్రధర్ రెడ్డి, అర్పుత్, శక్రు నాయక్, ఆయా గ్రామాల మండలగ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపురం, ముప్పాళ్ళ, నందిగామలో వివాహాలు, వస్త్ర బహూకరణ వేడుకలలో పాల్గొన్న సౌమ్య

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్)**
వీరులపాడు మండలం పెద్దాపురం గ్రామంలోని గుడిమిల్లి శ్రీనివాసరావు కుమారుడి వివాహ వేడుకకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె, వారి కుటుంబ సభ్యులతో కలిసి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ నిమ్మల రాజేంద్ర, కూటమి నేతలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

చందర్లపాడు మండలం %-% ముప్పాళ్ళ గ్రామం ముప్పాళ్ళ గ్రామంలో తెదేపా నేత గడ్డం ఉమామహేశ్వరరావు మరియు లక్ష్మీ దంపతుల



చిరంజీవుల నూతన వస్త్ర బహూకరణ వేడుకకు తంగిరాల

సౌమ్య హాజరయ్యారు. ఆమె, కుటుంబ సభ్యులతో కలిసి చిరంజీవులు సలోమి గ్రేస్, శ్రీమంత్ గ్రేస్ లను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం కూడా గ్రామ సర్పంచ్, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్, కూటమి నేతలు, మరియు స్థానికుల సమక్షంలో జరిగి విజయవంతమైంది.

నందిగామ పట్టణం %-% మధిర ఆర్చి రోడ్ వడ్డెల్లి వెంకట నరసింహారావు మేనకోడలి వివాహ వేడుకలో తంగిరాల సౌమ్య పాల్గొని, కుటుంబ సభ్యులతో కలిసి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం కూడా కూటమి నేతలు, స్థానికులు తదితరులతో ఘనంగా నిర్వహించబడింది.

# కార్మిక హక్కులు కాలరాసే లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి


### వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి -కార్మిక, రైతు సంఘాల నాయకుల డిమాండ్

**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):**
కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బుధవారం దేశవ్యాప్త పిలుపులో భాగంగా నగరంలోని కృష్ణకళామందిర్ నుంచి ఎల్ఐసి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎల్ఐసి కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జె. రాజారెడ్డి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు, రైతు కూలీ సంఘం సహాయ కార్యదర్శి కృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం మూడవసారి అధికారంలో వచ్చిన తరువాత పూర్తిగా కార్మిక, రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని నడుపుతున్నారన్నారు. గడిచిన 11 సంవత్సరాల కాలంలో అదాని, అంబానీ సేవలో ఉంటూ కార్పొరేట్ సంస్థలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. వారి మోచేతి




నీళ్లు తాగే విధంగా నరేంద్రమోడీ వ్యవహరిస్తూ కార్మిక,రైతు వర్గానికి ద్రోహం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. గత ఐదు సంవత్సరాల నుండి కార్మికులు దేశవ్యాప్తంగా లేబర్ కోడ్స్ రద్దు చేయాలని పోరాడుతున్నా కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గాన్ని యజమానులకు ఊడిగం చేసే లేబర్ కోడ్స్ దేశవ్యాప్తంగా అమలయ్యే విధంగా నోటిఫికేషన్ విడుదల చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. స్వతంత్రం రాక పూర్వం నుంచి ఈ దేశంలో ఉన్న 44 కార్మిక చట్టాల్ని కార్మిక వర్గం ప్రాణ త్యాగాలు చేసి అనేక ఉద్యమాల ద్వారా సాధించిన చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేయడం అంటే కార్మిక వర్గానికి ద్రోహం చేయడం తప్ప మరి ఒకటి కాదన్నారు. రైతులు ప్రాణాలు లెక్కచేయకుండా వ్యవసాయ నల్ల చట్టాలు రద్దు చేయాలని డిల్లీ కేంద్రంగా ఉద్యమం చేస్తే మూడు నల్ల చట్టాలు రద్దు చేస్తున్నామని ప్రకటించి దొడ్డిదారిన అమలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం లేదన్నారు. రైతులకు ఇచ్చిన ఏ ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదన్నారు. ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్వి నాయుడు, చేతివృత్తుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లింగమయ్య,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం,ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణుడు,నగర అధ్యక్షులు చిరంజీవి,ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజు,ఏఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల రంగయ్య,ఏఐయుటియుసి నాయకులు శేఖర్,ఏఐబిఈఏ జిల్లా అధ్యక్షులు శంకర్,సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు వెంకటనారాయణ, ముర్తుజా, మున్సిపల్ యూనియన్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం,మెడికల్ రిప్రజెంట్ జాతీయ కార్యదర్శి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఏజెన్సీ ఉద్యోగికి గాయాలు



**మహానంది, నవంబర్ 26,( రిపబ్లిక్ న్యూస్).**మహానంది దేవస్థానంలోని ఏజెన్సీ విభాగంలో పనిచేస్తున్న గోపవరం గ్రామానికి చెందిన కుమార్ రోడ్డు ప్రమాదంలో మంగళవారం రాత్రి గాయపడ్డాడు. విధులు ముగించుకుని ఇంటికి వెళ్తుండగా మహానంది సమీపంలోని జినశంకర తపోవనం దగ్గర రోడ్డుపై ముళ్ల ఏదు అడ్డు రావడంతో బైక్ అదుపుతప్పి కింద పడ్డాడు. వెంటనే స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించడంతో చికిత్స నిమిత్తం నంద్యాల ఆసుపత్రికి తరలించారు. అనంతరం అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రమాదంలో కుమార్ కాలు విరగడంతో ఆపరేషన్ అవసరమని వైద్యులు చెప్పారని కుటుంబ సభ్యులు చెప్పారు.

## అట్టహాసంగా ఆలయ పాలక మండలి ప్రమాణం

### ఆలయ చైర్మన్ గా వెంకటరమణ ఏకగ్రీవ ఎన్నిక




**బండి ఆత్మకూరు, నవంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):-** మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో వెలసిన శ్రీ నారాయణస్వామి, ఆంజనేయస్వామి ఆలయానికి నూతన పాలకమండలి నియామకం జరిగింది. ఇందులో భాగంగా దేవదాయ శాఖ అధికారులు బుధవారం నూతన పాలకమండలి సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. నంద్యాల డివిజన్ తనిఖీ అధికారి పి.హరిచంద్ర రెడ్డి ఆలయ ఆవరణలో ప్రమాణస్వీకారం చేయించారు. ఆ తర్వాత సభ్యుల్లో ఒకరైన కె.వెంకటరమణను ఆలయ చైర్మన్ గా సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన పాలకమండలి సభ్యులుగా నాగ చెన్నయ్య, ఎస్.వెంకటేశ్వర్లు, బి.వెంకటరమణ జి.కళ్యాణి, ఎం.లక్ష్మీదేవి, పి.సుబ్బమ్మ, జయ లక్ష్మమ్మ, అర్చకులు పి.వెంకట శేషయ్యలను నియమించారు. కాగా ఆలయ కార్యనిర్వహణాధికారి నాగ ప్రసాద్ దేవదాయ శాఖ తరపున నూతన పాలకమండలి సభ్యులకు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కంచర్ల సురేష్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల ఇన్చార్జి ముమ్మడి నాగ కృష్ణారెడ్డి, తెలుగు గంగ ప్రాజెక్ట్ ఉపాధ్యక్షులు కంచర్ల మనోహర్ చౌదరి,సాగు నీటి సంఘం చైర్మన్ మద్దినేని శంకర్, చంద్రయ్య, ఆమ్రోస్ నడిపినేని కృష్ణుడు, ఆలయ సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పాములపాడులో ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈ దేశ పౌరులుగా ప్రతిజ్ఞ చేస్తున్నాం**

**భారత రాజ్యాంగాన్ని తొలిచేలా నేడు గ్రంథం చుట్టూ మత చెదపురుగులు చేరాయి**

**రాజ్యాంగాన్ని తినేసి సొంత రాజ్యాంగం అమలు చేయాలని కుట్రలు పన్నుతున్నాయి**

**భారత రాజ్యాంగం కేవలం పుస్తకం కాదు.. ప్రతి పౌరుడికి దక్కిన వాగ్దానం**

**రాజ్యాంగాన్ని మార్చే ఎలాంటి కుయుక్తులను అనుమతించేది లేదు:-ప్రజాసంఘాల నాయకులు**



**పాములపాడు నవంబర్ 26 రిపబ్లిక్ న్యూస్:-** మండల కేంద్రమైన పాములపాడులో, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో 76వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు-నల్లమల.అబ్రహం, సామాజిక రాయలసీమ రాష్ట్ర సాధన సమితి అధ్యక్షుడు-డాక్టర్ డి.నాగన్న, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు కలబండి.నాగరాజు, ఎమ్మార్పీఎస్ %డ% ఎంఎస్పి జిల్లా నాయకుడు కోట.ప్రభాకర్, బీసీ ఐక్య సంఘం అధ్యక్షుడు గట్టు. శంకర్ గౌడ్, మండల కో-అప్టెడ్ మెంబర్-సయ్యద్.ముర్తుజాఅలీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు-సయ్యద్.షేక్షాఅలి, వైఎస్ఆర్సిపి మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు-సయ్యద్ బాష, మాల మహానాడు నాయకుడు కే.బాలస్వామి, జాతీయ బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి-డాక్టర్ బత్తుల.సంజీవరాయుడు, తదితర ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరాని తనం, కుల వ్యవస్థను రూపుమాపిన మహనీయుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అన్నారు.దేశ పౌరులందరికీ పేరుపేరునా భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.కోట్లాది భారతీయుల ఆశయాలను, వారి హక్కులను, స్వేచ్ఛను, గౌరవాన్ని, న్యాయాన్ని కాపాడేది మన భారత రాజ్యాంగం అని అన్నారు.పేదలైనా, ధనికులకైనా, ఏ కులమైన, ఏ మతమైనా అందరు కూడా రాజ్యాంగం దగ్గర సమానమే అని అన్నారు.రాజ్యాంగం కేవలం పుస్తకం కాదు ప్రతి పౌరుడికి దక్కిన అరుదైన గొప్ప వాగ్దానం అని అన్నారు. దేశ ప్రజలకు దశ-దిశ కల్పించిన పవిత్ర గ్రంథాన్ని తొలిచేలా చుట్టూ నేడు మతతత్వ బిజెపి పార్టీలు, దానికి మద్దతు ఇచ్చే పార్టీలు చెద పురుగులుగా చేరాయనీ ఆవేదన వ్యక్తం చేశారు.వీరందరూ కూడా భారత రాజ్యాంగాన్ని తినేసి, చరిత్రను రూపు మాపాలని చూస్తున్నాయన్నారు. సొంత రాజ్యాంగాన్ని లిఖించాలని కుట్రలు చేస్తున్నాయన్నారు. ప్రజల హక్కులను హరించి మత ఛాందసవాదాన్ని రెచ్చగొట్టాలని పన్నాగాలు పన్నుతున్నాయన్నారు. రాజ్యాంగం సురక్షితంగా ఉన్నంతకాలం ప్రజల హక్కులు సురక్షితం ఉంటాయన్నారు.భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈ దేశ పౌరులుగా ప్రతిజ్ఞ చేస్తున్నాం మని రాజ్యాంగంపై జరిగే దాడిని ఎదుర్కోవడం, రక్షించడంలో మొదటి స్థానంలో నిలబడటం నా కర్తవ్యం అని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.రాజ్యాంగాన్ని మార్చే ఎలాంటి కుయుక్తులను అనుమతించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకుడు జి.సాయికృష్ణ, ఎమ్మెస్పి మండల నాయకుడు జే.శ్రీనివాసులు, వైయస్సార్సీపి మండల నాయకుడు మురహరి. రాజన్న, బాలకచెర్ల ఉపసర్పంచ్-నరసింహులు గౌడ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొల్లెద్దుల. మోహన్, కొత్తపల్లి నాయకుడు బలరాం, టిడిపి నాయకుడు సుంకన్న, శివుని పార్టీ నాయకులు బాలయ్య, ఏసన్న, వికలాంగుల సంఘం అధ్యక్షుడు శీలం.శ్రీనివాస్, సేవా భారతి యూత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు- ఎస్. షర్ఫుద్దీన్ అలి, మాల మహానాడు మండల నాయకుడు- ఎస్.యేసన్న, తదితర ప్రజాసంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

## జనవరి- 9,10వ తేదీలలో పాములపాడులో జరిగే ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి

**పాములపాడు నవంబర్ 26 రిపబ్లిక్ న్యూస్:-** నంద్యాల జిల్లా, పాములపాడు మండల కేంద్రంలో 2026, జనవరి- 9, 10వ తేదీలలో జరిగే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయడానికి సంఘం ఆధ్వర్యంలో ఆహ్వాన సంఘ సమావేశం మండల కార్యదర్శి బాలయ్య అధ్యక్షతన వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శివ నాగరాణి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీల కోసం అనేక పోరాటాలు చేసి వారికోసం గ్రామీణ ఉపాధి హామీ చట్టం, ఇళ్ల స్థలాలు, సాగు భూములు ఇతర స్థానిక సమస్యలు పోరాడి సాధించడం జరిగింది. నేటికీ పాలక ప్రభుత్వాలు కూలీల పట్ల అనేక రకాలుగా వివక్ష చూపుతూ, పేదలకు ఇచ్చిన భూములను లాక్కుంటూ అలాగే ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గిస్తూ అనేక ఇబ్బందులు పెడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన విధానాలను అనుసరిస్తుందని వాటిని వెంటనే విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి




డిమాండ్ చేశారు. అలాగే సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.నాగేశ్వరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పొరేట్ పరిశ్రమల కోసం పేదల భూములు లాక్కుంటుందని వారికి తగిన నష్టపరిహారం కల్పించకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. రాబోవు కాలంలో పేదల కోసం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తుందని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా మహాసభలో జయప్రదం కోసం ఆహ్వాన సంఘం కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులుగా ఆర్.ఎస్.గోపాల్, అధ్యక్షుడుగా కోట్ల.చంద్ర రెడ్డి, ఉపాధ్యక్షులుగా బత్తుల.సంజీవరాయుడు, ఎస్.షేక్షాఅలి, వీరితోపాటు 35 మందితో కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నరసింహ నాయక్ ,ఎం.సుధాకర్, బాలయ్య ,స్వాములు, డేవిడ్, ఓబులేసు, ఈశ్వరమ్మ, మధు శేఖర్, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు- డి.స్వామన్న, రజక వృత్తి సంఘం సి.వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయకులు ఏ.రణదీర్, రామ నాయక్, శివ లక్ష్మమ్మ, కె వి పి ఎస్ జిల్లా నాయకులు జయరాణి, మహిళా సంఘం నాయకురాలు రవణమ్మ ,అలాగే మండల పరిధిలోని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాములపాడు ఎస్సీ బాలికల హాస్టల్ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టకపోతే కఠిన చర్యలు తప్పవు

### :- డివిఎంసి మెంబర్ లింగాల.నాగరాజు

**పాములపాడు నవంబర్ 26 రిపబ్లిక్ న్యూస్:-** మెనూ ప్రకారం భోజనం, వసతులు కల్పించకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులకు తెలియచేస్తామని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు డిమాండ్ చేశారు.నంద్యాల జిల్లా, పాములపాడు మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి భోజనం కూరగాయలు తదితర విషయాలపై తనిఖీ చేసి ఈ సందర్భంగా లింగాల.నాగరాజు మాట్లాడుతూ ఈరోజు మెనూ ఉదయం టిఫిన్ జీరా రైస్, కూరగాయల సాంబారు అయితే జీరా రైస్ లో



జిలకర తప్ప, ఏమీ లేదని అన్నం కూడా చితికిపోయిందని హాస్టల్ వర్కర్స్ నిర్లక్ష్యం చేయకుండా వంటలు మంచిగా చేయాలని, పిల్లలు సంతృప్తిగా తినే విధంగా వంటకాలు ఉండాలని ఆయన అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు సన్న బియ్యం మంచి కూరగాయలు మెనూ ప్రకారం పెట్టి, చదువులో పిల్లలను బాగా రాణించాలని ఆదేశాలిస్తే కొంతమంది వార్డెన్లు నిర్లక్ష్యం వహిస్తూ బయట పనులకే ప్రాముఖ్యత తీస్తున్నారని హాస్టల్లో ఉండకుండా బయట ప్రపంచానికి పరిమితమైతున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు ఎలాంటి చెడ్డ పేరు రాకుండా హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సరిగా కల్పించకపోతే వార్డెన్లపై జిల్లా కలెక్టర్ కి, ఎమ్మెల్యే కి ఫిర్యాదు చేస్తానని ఆయన హెచ్చరించారు.ద

## అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**రోడ్డుప్రమాదాలు, సైబర్ క్రైమ్ మొదలగు వాటిపై విస్తృత అవగాహన కల్పించాలి**

**ప్రాపర్టీ కేసులలో రికవరీ శాతం పెంచాలి**

**శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పని చేయండి**

**జిల్లా పోలీసు అదికారులతో నేర సమీక్ష సమావేశం నిరహించిన జిల్లా ఎస్పీ సునీల్ సునీల్ షొరాణ్**






**నంద్యాల క్రైం, నవంబర్ 26, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు బుధవారం జిల్లా పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ సునీల్ సునీల్ షొరాణ్ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నేర నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణ కొరకు తీసుకోవలసిన చర్యలపై ప్రాధాన్యత క్రమంలో వివరించడం జరిగింది. ప్రస్తుతం నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు వాటి వివరాలు, పురోగతిపై ఆరా తీసి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి,నేరాల నియంత్రణతో పాటు నేరస్థులను పట్టుకోవాలని జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా సీసీటీఎన్ఎస్లో ఎప్పటికప్పుడు పొందుపర్చాలన్నారు. అన్ని వివరాలు నమోదు చేయడం వల్ల కేసులు, వ్యక్తుల పూర్తి సమాచారం తెలుస్తుందని అది అందరికీ ఉపయోగపడేలా దోహదం చేస్తుందన్నారు. గ్రేవ్ కేసులు, యూఐ కేసులు, పిటి కేసులు, మర్డర్, సైబర్ క్రైమ్ కేసులు, పోక్సో కేసులు, మిస్సింగ్ కేసులు, ఎస్సీ ఎస్టీ కేసులపై ఆరా తీస్తూ వాటి దర్యాప్తు పురోగతిపై ప్రత్యక దృష్టి ఉంచాలని నేరం చేసిన వారికి శిక్ష పడేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలి. మహిళలు చిన్న పిల్లలపై అఘాయిత్యాలు జరుగకుండా ప్రత్యక చర్యలు తీసుకోవడంతో పాటు అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారు, రౌడీ షీటర్లు, నేరచరిత్ర గలవారు,అనుమానితులు,గ్రేవ్ కేసులలోని నిందితులు, ఎన్.డి.పి.ఎస్, పోక్సో కేసులలో నిందితులు మెదలగు వారి కదలికలపై నిఘా ఉంచి వారు నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలి. రహదారి ప్రమాదాల,సైబర్ నేరాల నివారణ కొరకు జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో పట్టణాలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని వీటికి అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని దిశ నిర్దేశం చేశారు. ఎన్ఫోర్సెమెంట్ పై ప్రత్యక దృష్టి ఉంచాలని, ప్రతిరోజు విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా తనిఖీలు నిర్వహిస్తూ గంజాయి, మద్యం పిడి ఎస్ రైస్ అక్రమ రవాణా జరగకుండా నిరోధించాలని, భాహిరంగ మధ్యపానం,డ్రంక్ అండ్ డ్రైవ్ ,మైనర్ డ్రైవింగ్ పై చర్యలు తీసుకోవాలి. నంబర్ ప్లేట్ లేని వాహనాలపై నిఘా ఉంచి తగిన చర్యలు తీసుకోవాలి. పి.జి.ఆర్.ఎస్ ఫిర్యాదులు నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూసుకోవాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు. ఈ కార్యాక్రమంలో నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం.జావళి, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు, డీఎస్పీలు ప్రమోద్, శ్రీనివాసులు, రామాంజీ నాయక్, జిల్లాలోని పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## కళాశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం




**బండి ఆత్మకూరు, నవంబర్ 26,( రిపబ్లిక్ న్యూస్):-** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బుధవారం రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి బి.శంకర్ నాయక్ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ప్రిన్సిపల్ వెంకటనారాయణ అధ్యాపక సిబ్బందితో కలిసి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ సెంట్రల్ హాలులో రాజ్యాంగ సభ్యులు భారత రాజ్యాంగాన్ని రూపొందించే పనిని పూర్తిచేసి ఆమోదించుకున్నారని తెలిపారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందించే ఉచిత పాఠ్య పుస్తకాలు, ఫీజు రీఎంబర్స్మెంట్, నోట్ బుక్, సంకల్ప కార్యక్రమం గురించి వివరించారు. అనంతరం ఆయనను ప్రిన్సిపల్ అధ్యాపక సిబ్బందితో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది రఘునాథరెడ్డి, మౌలాలి, కిరణ్, సురేష్, ప్రసాద్, జయమ్మ, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించిన ఢిల్లీ వైద్య బృందం

**కుష్టు నిర్మూలనకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశాలు**

**బండి ఆత్మకూరు, నవంబర్ 26,( రిపబ్లిక్ న్యూస్):-** బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఢిల్లీ వైద్య బృందం సందర్శించింది. ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర వైద్య బృందం డాక్టర్ వి.శాంతారామ్,డాక్టర్ రీతి తివారి, డాక్టర్ మన్సి అలాంగ్, వీరితోపాటు రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ లెప్రసీ డాక్టర్ ఎస్.దేవసాగర్, కే.సత్యవతిలు ఉన్నారు. ముందుగా వారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి అందులోని రికార్డులను పరిశీలించారు.ఆ తర్వాత లెప్రసీ సర్వే నమూనాలు పరిశీలించి స్థానిక వైద్యాధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో కుష్టు వ్యాధి సర్వేను



పకడ్బందీగా నిర్వహించి వ్యాధి నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు ఆదేశాలు జారీ చేశారు. వారి వెంట ప్రోగ్రాం ఆఫీసర్ కాంతారావు నాయక్, మెడికల్ ఆఫీసర్ తేజస్వినితో పాటు స్థానిక వైద్యాధికారులు డాక్టర్ సవిత, డాక్టర్ భావన, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.




## పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత






**మహానంది, నవంబర్ 26, (రిపబ్లిక్ న్యూస్)**మహానంది ఆలయ పరిసరాల్లో పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మహానంది ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాస రెడ్డి తెలిపారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రూ. 9 లక్షల విలువైన వేస్ట్ మేనేజ్మెంట్ మిషన్ ను బుధవారం ప్రారంభించారు. . ముందుగా వేద పండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర్ అవధాని ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం యంత్రాలను ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు చైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో బ్యాంక్ రీజనల్ జనరల్ మేనేజర్ వెంకటరమణ, మహానంది శాఖ మేనేజర్ హరీష్ కుమార్ ఆలయ ఏఈఓ మధు, సూపరింటెండెంట్ అంబటి శశిధర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాలో క్రీడల అభివృద్ధికి కేంద్ర సహకారం అవసరం

## క్రీడా వసతుల నిర్మాణానికి రూ.45.16 కోట్ల ప్రాజెక్టుల ఆమోదం కోసం

### కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయను కోరిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 26)**
కర్నూలు జిల్లాను క్రీడల రంగంలో ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయను కోరారు. దిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి కర్నూలు జిల్లాలో క్రీడల అభివృద్ధి కోసం చేపట్టాల్సినచర్యలపై ఆయన సవివరంగా చర్చించారు.రాయలసీమ ముఖ్య కేంద్రంగా, ఆర్థిక%-%విద్యా రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న కర్నూలు, క్రీడా నైపుణ్యాల కేంద్రంగా మారే సామర్థ్యం ఉందని మంత్రి వివరించారు. ఖేలో ఇండియా పథకంలో భాగంగా కర్నూలు జిల్లాలో స్పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి రూ.45.16 కోట్ల విలువైన ప్రాజెక్టులను ఆమోదించాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.ఇండోర్ స్పోర్ట్స్ హాల్స్, సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, ఫుట్‌బాల్ టర్ఫ్, స్క్వాష్ కోర్ట్ వంటి కీలక వసతులు ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని మంత్రి వివరించారు. ఈ సదుపాయాలు యువ క్రీడాకారుల ప్రతిభ అభివృద్ధికి?



కాకుండా, స్థానిక ఉపాధికి కూడా దోహదపడతాయని తెలిపారు.కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయ ఈ సూచనలపై సానుకూలంగా స్పందించినట్లు టీజీ భరత్ వెల్లడించారు. కర్నూలు జిల్లాను క్రీడల పరంగా అన్ని



విధాల అభివృద్ధి చేయడానికి తాను కట్టుబడి ఉన్నానని, జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా పూర్తి స్థాయి సహకారం అందిస్తానని తెలిపారు.

# కేంద్ర మంత్రి చిరాగ్ పాస్వాన్‌ను కలిసిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్

### ఆహార ప్రాసెసింగ్ రంగ అభివృద్ధిపై కీలక చర్చలు పెండింగ్ నిధుల విడుదల, ఇంక్యుబేషన్ సెంటర్ల ఆమోదంపై విజ్ఞప్తి

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 26)**
దిల్లీలో కేంద్ర ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాస్వాన్‌ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో ఆహార ప్రాసెసింగ్ రంగం అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై ఆయన చర్చించారు.ఇంటిగ్రేటెడ్ టమాటో వాల్యూ చైన్ ప్రాజెక్ట్‌ను వేగవంతం చేయడంలో భాగంగా పెండింగ్‌లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలని కేంద్రాన్ని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎఫ్‌పిఓలకు మరింత బలోపేతం కల్పించేందుకు కేంద్ర సహాయం అవసరమని తెలిపారు.అలాగే పీఎం%-%ఎఫ్ఎంఈ పథకం కింద తిరుపతి, బాపట్ల, లామ్ %ఎ% పులివెందులలో మిగిలి ఉన్న



ఇంక్యుబేషన్ సెంటర్లకు వెంటనే ఆమోదం ఇవ్వాలని మంత్రి భరత్ విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతులకు ప్రయోజనం చేకూర్చేలా, పంట కోత తర్వాత నష్టాలను తగ్గించేలా, గ్రామీణ ఉపాధి అవకాశాలు పెంపొందేలా ఆహార ప్రాసెసింగ్ ఎకో%-%సిస్టమ్‌ను రాష్ట్ర ప్రభుత్వం బలోపేతం చేస్తోందని తెలిపారు.ఈ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి చిరాగ్ పాస్వాన్ సానుకూలంగా స్పందించినట్లు టీజీ భరత్ తెలిపారు.

# కర్నూలు ఇండోర్ స్టేడియంలో హృదయానికి హత్తుకునే దృశ్యం

### విభిన్న ప్రతిభావంతుల పిల్లల ఆలింగనంతో ఉప్పొంగిన డీఈఓ శ్యామ్యూల్ పాల్ - "వారు సమాజానికి అమూల్యమైన శక్తి"









**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 26)**
కర్నూలు ఇండోర్ స్టేడియంలో బుధవారం జరిగిన విభిన్న ప్రతిభావంతుల ఆటల పోటీల్లో హృద్యమైన సంఘటన చోటుచేసుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. శ్యామ్యూల్ పాల్ స్టేడియంలో అడుగుపెట్టగానే, అక్కడి పిల్లలు ఆనందంతో డీఈఓను ఆలింగనం చేసుకున్నారు.ఈ అనూహ్య ప్రేమాభిమానాలకు డీఈఓ స్పందిస్తూ పిల్లలను ఎత్తుకొని వారితో స్నేహపూర్వకంగా ముచ్చటించారు. వారి ప్రతిభ, ఆత్మవిశ్వాసం, అమాయకత్వం చూసి ప్రేరణ పొందినట్లు తెలిపారు.విభిన్న ప్రతిభావంతుల పిల్లలకు అపారమైన సామర్థ్యాలు ఉన్నాయని డీఈఓ శ్యామ్యూల్ పాల్ పేర్కొన్నారు. "ఇలాంటి పిల్లలను సమాజం ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకూడదు, అవమానించకూడదు. సమాజ నిర్మాణంలో భాగస్వామ్యులుగా నిలిచేలా ప్రోత్సహించాలి" అని పిలుపునిచ్చారు.

# మన భారత రాజ్యాంగం మహోన్నతమైనది

**రాజ్యాంగ స్ఫూర్తిగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలి**

**అధికారులు పేద ప్రజలకు తమ సేవలు అందించాలి**

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**ఘనంగా సంవిధాన్ దివస్ నిర్వహణ**

**అనంతపురము కలెక్టరేట్, నవంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):**
ప్రపంచంలో కెల్లా అత్యున్నత రాజ్యాంగం మన భారత రాజ్యాంగం అని, రాజ్యాంగ స్ఫూర్తిగా ప్రతి ఒకరూ నడుచుకోవాలని, సదరు మార్గదర్శకాల మేరకు అధికారులు అందరూ బాధ్యతగా పేద ప్రజలకు తమ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరం నందు భారత రాజ్యాంగ ప్రవేశిక ఆమోద దినం సందర్భంగా భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో భారత రాజ్యాంగ ప్రవేశిక ఆమోద దినాన్ని ఘనంగా ఈ సంవత్సరం హమారా సంవిధాన్... హమారా స్వాభిమాన్ థీమ్ తో నిర్వహించాలన్న సూచనల మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి మలోలా, జిల్లా అధికారులు, తదితరులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్, తదితరులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం రాజ్యాంగ ప్రవేశిక మేరకు జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.



**భారతదేశం ఒక ప్రజాస్వామ్య దేశం**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన భారత రాజ్యాంగం ఎంతో గొప్ప ఆదర్శవంతమైన రాజ్యాంగమని పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించిన మహానుభావులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిరకాలం మన ప్రజలందరి మదిలో ఉన్నారన్నారు. పలుమార్లు మేథోమథనం అనంతరం రాజ్యాంగం రూపొందిందన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ 26 న "సంవిధాన్ దివస్" దేశవ్యాప్తంగా జరుపుకుంటారని, ఈ రోజున 1949లో భారత రాజ్యాంగం అంగీకరించబడిన రోజును గుర్తు చేస్తుందని, 1950 జనవరి 26 న పూర్తిగా అమలులోకి వచ్చిందని పేర్కొన్నారు. నాటి నుండి భారతదేశం ఒక ప్రజాస్వామ్య దేశంగా అధికారికంగా మారిందన్నారు. నేడు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో



అధికారులు రాజ్యాంగ ప్రవేశిక చదివి ప్రతిజ్ఞ చేయడం జరుగుతోందని తెలిపారు. రాజ్యాంగ ప్రవేశికలోని ప్రతి పదం ఎంతో మహోన్నతమైన భావజాలాన్ని కలిగి ఉన్నదని, సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్యం, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వానికి హామీ ఇస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా మనం ప్రజాసేవలో రాజ్యాంగ స్ఫూర్తిగా పనితీరు ఉండాలని, పేద ప్రజల అభ్యున్నతికి వారి సంక్షేమానికి అభివృద్ధికి మనసా వాచా కర్మణా బాధ్యతగా అంకితభావంతో పనిచేయాలని పేర్కొన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ రాజ్యాంగ ప్రవేశిక దినాన్ని మన జిల్లా కలెక్టరేట్ నందు నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి అధికారులు నివాళులు రాజ్యాంగ పీఠిక పఠనంతో ప్రతిజ్ఞ





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 26)**
భారత రాజ్యాంగం ఆమోదించబడి 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా రాజ్యాంగ రూపకర్త డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి సదరన్ రీజియన్



హోంగార్డు కమాండెంట్ యం.మహేష్ కుమార్, కర్నూలు అదనపు ఎస్పీ జి.హుస్సేన్ పీరా, ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణమోహన్ పూలమాలవేసి నివాళులర్పించారు.అధికారులు మాట్లాడుతూఅంబేద్కర్ వంటి మహానుభావుల సేవలు ఫలితంగా దేశం ఒక గొప్ప రాజ్యాంగాన్ని పొందిందని, రాజ్యాంగ దినోత్సవం ప్రతి భారతీయుడికి గర్వకారణమని అభిప్రాయపడ్డారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ ప్రాధాన్యతను వివరించి, అక్కడున్న సిబ్బందితో కలిసి భారత రాజ్యాంగ పీఠిక పఠనం చేయించి ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్, హోంగార్డు డీఎస్పీ ప్రసాద్, ఆర్ఐలు నారాయణ, జావేద్, పోతలరాజు, ఆర్ఎస్సైలు, ఏఆర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు వేగవంతం

### మద్యం తాగి వాహనం నడిపితే తప్పనిసరిగా జైలు శిక్ష -జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 26)**
కర్నూలు రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు కర్నూలు జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను మరింత ముమ్మరం చేసినట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు.మద్యం సేవించి వాహనం నడపడం వల్లే ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో, పోలీసు బృందాలు పలు ప్రాంతాల్లో కఠినంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయని ఎస్పీ పేర్కొన్నారు.ఇప్పటినుండి ఎవరైనా మద్యం తాగి వాహనం నడిపిన పక్షంలో, వారి పై కేసులు నమోదు చేయడంతో పాటు గరిష్ఠంగా ఒక నెల పాటు జైలు శిక్ష విధించేలా కఠిన చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు.2025 జనవరి నుండి నవంబర్ 25 వరకు మొత్తం 8,268 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

### భారత రాజ్యాంగ రూపకర్త డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ

**నంద్యాల క్రైం, నవంబర్ 26, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా పోలీసు కార్యాలయం నందు భారత రాజ్యాంగం ఆమోదించబడి 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం భారత రాజ్యాంగ రూపకర్త డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ ఆమోదించి ఇప్పటికీ 76 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగిందని తద్వారా దేశ ప్రజలందరికీ సమాన హక్కులు దక్కాయన్నారు. అమూల్యమైన రాజ్యాంగం కల్పించిన హక్కులను ఆస్వాదించే ప్రతి ఒక్కరూ బాధ్యతలను గుర్తెరిగి వ్యవహరించాలని. నవ సమాజం, సమ సమాజం కోసం ప్రతి ఒక్కరూ



ముందుకు వచ్చి స్ఫూర్తిని ఇవ్వాలని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకోసం అందరూ కృషిచేయాలని, రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ గుర్తుకు తెచ్చుకోవాలని



విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పిలు కె.ప్రమోద్, రామాంజీ నాయక్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ వజ్రోత్సవాలు

**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్)**
నగరంలో నారాయణ జూనియర్ కళాశాలలో భారత రాజ్యాంగ వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించారు. బుధవారం కళాశాల డీజీఎం ఎస్. వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో సాయి నగర్ బ్రాంచ్ లో ఈ వజ్రోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా డిజిఎం వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను కళాశాల విద్యార్థులకు వివరించారు. భారత రాజ్యాంగం పై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. చట్టాలపై అవగాహన పొంది స్వీయ రక్షణ పొందాలని తెలియజేశారు. ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగం సరిగా అమలు కాకపోవడం వల్ల సామాన్య ప్రజానీకం నష్టపోతోందన్నారు. పౌరులలో ఐక్యత భావాన్ని పెంపొందించుకోవడానికి, స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం, సోదర భావం రాజ్యాంగంలోని ప్రధాన మార్గదర్శకాలన్నారు. రాజ్యాంగం సామాజిక ప్రాథమిక హక్కులను పరిరక్షిస్తుందన్నారు. ప్రజాస్వామ్యం రాజ్యాంగ విలువలపై విద్యార్థుల్లో అవగాహన నింపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీధర్ బాబు,ఏవో. చెన్నకేశవులు, మనోహర్ కృష్ణ, గోవిందరాజులు, హరికృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రజా రిపబ్లిక్



# కాసుల కోసం కల్తీ కమ్యూనిస్టులు

## పిఏవి గ్రూప్ చైర్మన్ ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు పబ్బతి వేణుగోపాల్

**చందాల పేరుతో దందాలు చేస్తున్న కల్తీ కమ్యూనిస్టులు**

**దశాబ్దాల చరిత్ర గలిగిన సిపిఐ పార్టీకి కల్తీ కమ్యూనిస్టులతో కళంకం**

**నిజమైన కమ్యూనిస్టులను పార్టీ నుండి వెళ్లగొట్టారు**

**కాసుల కోసం అధికారులను, వ్యాపారస్తులను బ్లాక్మెయిల్ కు పాల్పడుతున్న కల్తీ కమ్యూనిస్టులు**

**పిఏవి గ్రూప్ కల్తీ వ్యాపారాలు చెయ్యదు**

**పిఏవి గ్రూప్ వ్యాపారాలపై ఏ విచారణకైనా నేను సిద్ధం**

**లినేను సంపాదించిన ప్రతి పైసాకు ప్రభుత్వానికి టాక్స్ కడుతున్నాను**

**లికల్తీ కమ్యూనిస్టుల కోట్ల ఆస్తుల సంపాదనపై లినంద్యాలలో విచారణకు సిద్ధమాలి.**

**పదవుల కోసం కాదు సేవ కోసం రాజకీయాల్లోకి వచ్చాను**



**నంద్యాల నవంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్) :** పట్టణంలోని సిపిఐ పార్టీకి చెందిన కొందరు కల్తీ కమ్యూనిస్టులు కాసుల కోసం అధికారులను, వ్యాపారస్తులను బ్లాక్ మెయిల్ చేస్తున్నారు.కాసులు ముడితేనే ఉద్యమాలను తాకట్టు పెడుతున్న కల్తీ కమ్యూనిస్టులతో దశాబ్దాల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ పూర్వ వైభవాన్ని కోల్పోయి కళంకం పాలయ్యింది.గతంలో ఉన్న ఉద్యమ నాయకులైన నిజమైన కమ్యూనిస్టులను కాసుల కోసం కల్తీ కమ్యూనిస్టులు సిపిఐ పార్టీ నుండి వెళ్లగొట్టారు.కల్తీ కమ్యూనిస్టులు నాపై చేస్తున్న తప్పుడు ఆరోపణలు కేవలం కాసుల కోసం మాత్రమేనని పిఏవి గ్రూప్ చైర్మన్ ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు పబ్బతి వేణుగోపాల్ తెలిపారు.గతంలో ఎన్నోసార్లు సిపిఐ పార్టీకి చెందిన నాయకులు పలు ఉద్యమాల పేరు చెప్పి పిఏవి కార్యాలయం వద్దకు వచ్చి చందాల పేరుతో దందాలు చేసేవారు.కానీ ఏనాడు ఈ కల్తీ కమ్యూనిస్టులు చేసిన ఉద్యమాలతో పేద ప్రజలకు మేలు జరగలేదు.పిఏవి గ్రూప్ రియల్ ఎస్టేట్ భవన నిర్మాణంలో ప్రభుత్వం నుండి అన్ని అనుమతుల ను తీసుకొని చేస్తున్నాము.ప్రతి సంవత్సరం నేను సంపాదించిన ప్రతి పైసాకు టాక్స్ చెల్లిస్తున్నాను.పి ఏ వి గ్రూప్ ఎప్పుడూ కూడా ప్రజలకు, ప్రభుత్వానికి ఇబ్బందులు కలిగించేలా కల్తీ వ్యాపారం చేయలేదు.అందువలననే పీఏ వి గ్రూప్ నంద్యాల పట్టణ ప్రజల అభిమానాన్ని చూడ గొంటూ దశాబ్దముకు పైగా అగ్రస్థానంలో కొనసాగుతూ ఉన్నాము.ఇటువంటి ఘన చరిత్ర కలిగి ఉన్న పీఏ వి గ్రూపు పైన ఎన్నో సంవత్సరాల క్రితం కొనుగోలు చేసి నిర్మాణాలు పూర్తయిన తర్వాత నిరాధారంగా ఆరోపణలు చేస్తున్న కల్తీ కమ్యూనిస్టులు పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాము.నేను కేవలం సేవ ద్వారా ఎక్కువ మంది ప్రజల అభిమానాన్ని చూడగొనాలన్న ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చాను.రాజకీయాల ద్వారా వ్యాపారం చేసుకోవాల్సిన దుస్థితి నాకు లేదు.పార్టీ పేరు చెప్పుకొని కల్తీ కమ్యూనిస్టుల వలె కాసులు సంపాదించవలసిన అవసరం నాకు లేదు.పీఏ వి గ్రూప్ వ్యాపారంపై ఎటువంటి విచారణ చేసిన నేను సిద్ధంగా ఉంటాను.పేద ప్రజలను అడ్డం పెట్టుకుని ఉద్యమాల పేరుట కల్తీ కమ్యూనిస్టులు నంద్యాలలో కోట్ల రూపాయల ఆస్తులను సంపాదించారు.వీటిపై విచారణ చేస్తే కల్తీ కమ్యూనిస్టుల ఆగడాలకు అడ్డు కట్ట పడుతుంది అన్నారు

# రావుస్ కాలేజీలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం.



**నంద్యాల బ్యూరో, నవంబర్ 26, (రిపబ్లిక్ న్యూస్):** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని నంద్యాల పట్టణం రావుస్ జూనియర్ కళాశాలలో బుధవారం రాజ్యాంగ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ ఏ.మోని చంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం లో పొందుపరిచిన హక్కులనే కాకుండా బాధ్యతలు కూడా తెలుసుకొని విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని,నేటి విద్యార్థులే రేపటి బాధ్యతగల పౌరులుగా సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ఎన్నో ఆశలు పెంచుకుంటారని వారి ఆశయాలకు అనుగుణంగా ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. తమ కళాశాలలో ప్రతి విద్యార్థి పైన ఒకే రకమైన శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు.అధ్యాపకులు చెప్పే ప్రతి విషయాన్ని జాగ్రత్తగా పాటించి తద్వారా ఉన్న శిఖరాలను అందుకోవాలని ఆయన కోరారు. కళాశాల ప్రిన్సిపల్ రోడ్డ సుంకయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి ప్రపంచంలోని మిగతా



రాజ్యాంగాల్లో కెల్లా విశిష్టత ప్రాధాన్యత ఉందని,ఈ సమాజం ఉన్నంతవరకు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఉంటుందని ఆయన తెలిపారు. భారత రాజ్యాంగం ఇతర దేశాలకు కూడా ఆదర్శప్రాయంగా నిలిచిందని ఆయన కొనియాడారు. అనంతరం భారత రాజ్యాంగం పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో మొదటి స్థానం సాధించిన ఇంద్ర కుమార్, ద్వితీయ స్థానం సాధించిన శిరీష, తృతీయ స్థానం సాధించిన శ్రీశైలం లకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సంగమేశ్వరయ్య, పౌరశాస్త్ర అధ్యాపకుడు బాలరాజు,అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య అవగాహన


**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**



**నంద్యాల బ్యూరో, నవంబర్ 26, (రిపబ్లిక్ న్యూస్):**రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో పాఠశాల విద్యార్థుల కోసం నిర్వహించిన వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలలో విజేతలను ఎంపిక చేసి వారికి పురస్కారాలు అందజేసినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్లో జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈ పోటీల ద్వారా పిల్లల్లో రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువలు, పౌర హక్కులు, కర్తవ్యాల పట్ల అవగాహన పెంపొందించడం లక్ష్యమని తెలిపారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గం నుంచి మొత్తం ముగ్గురు విద్యార్థులను ఉత్తమ ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసినట్లు వివరించారు.విజేతల వివరాలు ఇలా ఉన్నాయి. ప్రతి నియోజకవర్గం నుంచి ఎంపికైన ఒక ఉత్తమ విద్యార్థి రాష్ట్ర స్థాయిలో నిర్వహించే కార్యక్రమంలో అవార్డు మరియు ప్రశంసాపత్రం పొందారన్నారు. మిగిలిన ఇద్దరు విద్యార్థులకు జిల్లాస్థాయిలోనే జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు మరియు ప్రశంసాపత్రాలు అందజేయడం జరిగింది.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు శాసనసభ కార్యకలాపాలు ఎలా సాగుతాయో నమూనా సేకరించి మాక్ అసెంబ్లీలో పాల్గొన్నారు.ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లోని ఆర్. నాగమోక్షిత, ఏపీ మోడల్ స్కూల్ కోటకందు కోటకందుకూరు విద్యార్థిని కె. వెంకట హన్సిక, నందికొట్కూరులో జడ్పీహెచ్ఎస్ కొణిదెల విద్యార్థినికె. వైష్ణవి,శ్రీశైలంలో జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ ఆత్మకూరు విద్యార్థిని జి. లక్ష్మీ, ఏపీ మోడల్ స్కూల్ వెలుగోడు విద్యార్థిని ఎ. చరిత, నంద్యాలలోని టేక్కే లోని మున్సిపల్ హైస్కూల్ విద్యార్థిని ఎం. శివ సాయి, ఏపీ మోడల్ స్కూల్ గోస్పాడు విద్యార్థిని ఎన్. అవని, డోన్ లోని ఈరోజు రేపు కేజీబీవీ ప్యాపిలి విద్యార్థిని హెచ్.లాస్య, జడ్పీ గర్ల్స్ హై స్కూల్ డోన్ విద్యార్థిని అల్మాస్ హఫియా, బనగానపల్లిలోని జడ్పీ హై స్కూల్ విద్యార్థిని మధు కల్పన కేజీబీవీ సంజామల విద్యార్థిని విష్ణు ప్రియ, పాణ్యంలోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని ఎస్ ప్రవల్లిక వున్నారు.

# ఆర్యవైశ్య ఆస్తులపై కుట్ర

- ▶ స్వయంగా తాళ్లపల్లి వీరయ్య 1977లో స్థలం రిజిస్టర్ చేశాడు
- ▶ సెషన్స్ కోర్టు మరియు హైకోర్టులో మాకు అనుకూలంగా తీర్పు
- ▶ 48 సంవత్సరాలుగా ఈ స్థలం కు ప్రభుత్వ టాక్సు చెల్లిస్తున్నాము
- ▶ డబ్బుల కోసం కొందరు వ్యక్తులు అసత్య ఆరోపణలు చేస్తున్నారు
- ▶ వ్యాపార, రాజకీయ ఎదుగుదల ఓర్వలేక పబ్బతి వేణు పై అసత్య ఆరోపణలు
- ▶ శివపురం రాంప్రసాద్



**నంద్యాల నవంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్) :** పట్టణంలో ఆర్యవైశ్యుల ఆస్తులపై గత కొద్ది నెలలుగా కొందరు వ్యక్తులు కుట్రలు చేస్తూ వ్యాపార, రాజకీయపరంగా తొక్కి వేయాలని ప్రయత్నిస్తున్నట్లు శివపురం రాంప్రసాద్ ఆరోపించారు. 1977లో ఉప్పరి పేటలోని బాల్కొండయ్య హాల్ 50 సెంట్ల స్థలంలో 22 సెంట్లు స్థలాన్ని తాళ్లపల్లి వీరయ్య వద్ద నుండి శివపురం సోదరులం ఇరువురం కొనుక్కొని రిజిస్టర్ చేయించుకున్నాము.కానీ 1982లో తాళ్లపల్లి వీరయ్య కుమారుడు తండ్రి అమ్మిన ఆస్తిలో తన వాటా విక్రయించలేదని కోర్టుకు వెళ్లడం జరిగింది.1990 సంవత్సరంలో సెషన్ కోర్టులో తాళ్లపల్లి వీరయ్య స్వార్జితం కాబట్టి ఈ ఆస్తిలో ఎవరికి హక్కు లేదని శివపురం సోదరులమైన మాకు పూర్తి హక్కు ఉందని తీర్పు వచ్చినట్లు తెలిపారు.అనంతరం 2000 సంవత్సరంలో తాళ్లపల్లి వీరయ్య కుమారుడు, కుమారులు ఈ స్థలం పై హైకోర్టుకు అప్పీల్ చేశారు.2012లో వీరు వేసిన ఆపిల్ను డిస్మిస్ చేయడం జరిగింది .తాళ్లపల్లి వీరయ్య కుమార్తెలు తప్పుడు దస్తావేజులు సృష్టించి కోర్టుకు 2023లో వెళ్లడం జరిగింది.కానీ ప్రస్తుతం ఈ స్థలంలో నిర్మాణాలు జరగకూడదని ఎటువంటి కోర్టు ఉత్తర్వులు లేవు. గత 48 సంవత్సరములుగా ఈ 50 సెంట్లు స్థలంపై మున్సిపాలిటీకి చెందిన అన్ని పన్నులను మేము చెల్లిస్తూ వస్తున్నాము .మంగళవారం సిపిఐ పార్టీ వ్యక్తులు కొందరు దౌర్జన్యంగా స్థలంలో ప్రవేశించి అల్లర్లు చేస్తూ అసత్య ఆరోపణలు చేయడం తగదు అన్నారు.పి ఏ వి గ్రూప్ చైర్మన్ పబ్బతి వేణుగోపాల్ ఈ స్థలం అగ్రిమెంట్ చేసుకుని మా అనుమతితో నిర్మాణాలు చేస్తున్నారు.పట్టణంలో వ్యాపార, రాజకీయంగా ఎదుగుతుండడంతో సిపిఐ పార్టీ వ్యక్తులు అసత్య ఆరోపణలు చేస్తూ బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్నారు.ఎన్నో సేవా కార్యక్రమాలతో పబ్బతి వేణుగోపాల్ పట్టణ ప్రజల అభిమానాన్ని చూడగొంటున్నాడు .తప్పుడు ఆరోపణలు చేస్తున్న బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్న సిపిఐ పార్టీ వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాము అని తెలిపారు.

# రీ సర్వే సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**రీ సర్వే పనులను అర్ డి ఓలు, తహసీల్దార్లు పర్యవేక్షించాలి**

**జిల్లెల్ల గ్రామంలో రీ సర్వే సమస్యలపై గ్రామసభ**

**జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్**

**నంద్యాల బ్యూరో, నవంబర్ 26, (రిపబ్లిక్ న్యూస్):** రీ సర్వే సమస్యలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ సంబంధిత అధికారులకు సూచించారు.బుధవారం గోస్పాడు మండలం, జిల్లెల్ల గ్రామంలో రీ సర్వే సమస్యలపై జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 2023-24 సంవత్సరం జరిగిన రీ సర్వే కార్యక్రమంలో జిల్లెల గ్రామం నందు కొంతమంది రైతులకు జాయింట్ ఎల్ పి ఎం లు పడ్డాయని మరియు భూమి కొలతలలో తేడాలు, ఒకరి భూమి మరొకరికి కేటాయించడం వంటి సమస్యలు వచ్చాయన్నారు. ఈ సమస్యలన్నీ ఆర్డీవోలు



తహసీల్దార్లు, సర్వేయర్లు సమన్వయంతో పరిష్కరించాలన్నారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రీసర్వే పక్కాగా పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఇందులో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలన్నారు.

భూ వివాదాలను పరిష్కరించడం అన్నది సమగ్ర సర్వే ప్రధాన లక్ష్యాల్లో ఒకటని ఆ దిశగా సమగ్ర సర్వేను నిర్దేశించుకున్న సమయంలోగా తప్పులు లేకుండా పూర్తిచేయడానికి అధికారులు అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలన్నారు. రీ సర్వే పనులు పక్కాగా చేయకపోతే రెండవ సారి చేయాల్సి వస్తుందని రీ సర్వేకు సంబంధించిన ప్రతి పని జాగ్రత్తగా పరిశీలించి చేయాలన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ జిల్లెల గ్రామంలోని రైతుల సర్వే సమస్యలను ఒక్కొక్క రైతుతో మాట్లాడి వారి సమస్యలు విని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. జిల్లెల్ల గ్రామం నందు రీ సర్వేలో ఎంత మంది రైతులకు భూ సమస్యలు వచ్చాయి అవన్నీ నివేదిక తయారు చేసి తమకు వెంటనే పంపాలని ఆర్డిఓ, తహసిల్దార్ కు సూచించారు. అనంతరం జేసి రీసర్వేపై అధికారులకు పలు అంశాల గురించి చర్చించి వారికి దిశా నిర్దేశం చేశారు.

# మన దేశ చట్టాలకు మూలం భారత రాజ్యాంగం

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**నంద్యాల ప్రతినిధి, నవంబర్ 26, (రిపబ్లిక్ న్యూస్):** నగరంలోని సునీత ఒకేషనల్ జూనియర్ కళాశాల నందు భారత రాజ్యాంగ 76 వ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం విద్యార్థులతో కలిసి డెమోక్రటిక్ విద్యార్థి యువజన సంఘం, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డెమోక్రటిక్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్.రియాజ్,నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నాగసారి సుంకన్న మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగం ప్రపంచంలో కెళ్ళ అతిపెద్ద రాజ్యాంగమని, విద్యార్థులు యువకులు రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. యువత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగితే సమాజంలో జరుగుతున్న అసమానతలను, అన్యాయాలను,అక్రమాలను రాజ్యాంగ బద్దంగా చట్ట రూపంలో వాటిని తిప్పి కొట్టే అవకాశం ఉందని తెలియజేశారు. అందులో భాగంగా ప్రతి ఒక విద్యార్థి ప్రాథమిక హక్కులు ప్రాథమిక విధులు గురించి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగం గురించి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ముఖ్యమైన ఆర్టికల్స్, సెక్షన్ లను విద్యార్థుల పాఠ్యపుస్తకాలలో ఒక సబ్జెక్టుగా చేరిస్తే విద్యార్థులకు చట్టంపై అవగాహన పెరుగుతుందని వారు గుర్తు చేశారు.

డా.బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధివిధానాలను విద్యార్థులు,యువత అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సునీత ఒకేషనల్ జూనియర్ కళాశాల ఇన్చార్జ్ సుశీల, ఉపాధ్యాయులు విద్యార్థి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## -రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని

**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 26( రిపబ్లిక్ న్యూస్)**

బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు ఆదేశాలు, సూచనలు జారీచెశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికలను డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు.

పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అప్ డేట్ చేసిన రిజర్వేషన్లు, పోలింగ్దశ, పోలింగ్ కేంద్రాల జియో లోకేషన్ వివరాలు టి-పోల్ వెబ్ సైట్ లో నవీకరించాలని తెలిపారు. టి-పోల్ వెబ్ సైట్ ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లాలో నోడల్ అధికారిని నియమించాలని, ఎన్నికల కమిషన్ నుంచి వచ్చే ఫిర్యాదులను మూడు రోజులలో పరిష్కరించాలని అన్నారు. పొలింగ్ క్రేంద్రాల జాబితా,డిజిటల్ వివరాలను టి పోల్ లో నమోదు చేయాలని, పోలింగ్ కేంద్రాలలో లైట్, పవర్, ర్యాంప్, ఫర్నిచర్, భద్రతను చూసుకోవాలని, 2 కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాల్లో ఉన్న భవనం దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని,





వెబ్ క్యాస్టింగ్ జరిగే పోలింగ్ కేంద్రాల వివరాలు పంపాలని, డిస్ట్రిబ్యుషన్ కేంద్రాలు మండల కేంద్రాలో ఉండాలని, ఒట్ల లెక్కంపు కొరకు స్ట్రాంగ్ రూంలను 3 రోజుల ముందుగా సిద్ధం చేసుకోని ఏర్పాట్లను పర్యవేక్షించుకోవాలని సూచించారు. నవంబర్ 27 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని. పంచాయతీ ఎన్నికలకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన,అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాల జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రింటర్లు అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార కరపత్రాల ముద్రణ చేయకుండా సెక్షన్ 216 టిపిఆర్ చట్టం కఠినంగా ఆమలు చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రచారం సంబంధించి అభ్యర్థుల వ్యయ వివరాలను నమోదు చేసేందుకు ధరలను ఖరారు చేయాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ లకు ఎన్నికల కమిషనర్ సూచించారు. ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, ఒక ఏ.ఈ.ఓ (సహాయ వ్యయ వివరాల నమోదు అధికారి), ప్రతి జిల్లాకు ఒక స్టాటిక్ సర్వేలెన్స్ బృందం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎం.సి.ఎం.సి కమిటి, జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో వినియోగించే ఎలక్ట్రానిక్ వీడియోలకు ముందుగా ఎం.సి.ఎం.సి అనుమతి ఉండాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే నేపద్యంలో రైతులు పంట డబ్బులు తీసుకుని వెళ్లే సమయంలో తప్పనిసరిగా రశీదు పెట్టుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు.

ఎం.సి.సి అమలులో నిర్వహించే తనిఖీల లో నగదు, బంగారం, ఇతర పరికరాలు సీజ్ చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు అందించాలని, సీజ్ చేసిన పరికరాలకు సంబంధించిన ఆధారాలు సమర్పించేందుకు ఏ అధికారి ముందు హాజరు కావాలని వివరాలు ఆ రసీదు లో ఉండాలని అన్నారు.

వీసీ అనంతరం ఎన్నికల నిర్వహణ మీద సంబంధిత అధికారులతో లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.... ఎన్నికల నిర్వహణ సాఫీ గా జరగలన్నారుప్రతీ ఒక్కరికి ఎన్నికల నియమ నిబంధనల పై అవగాహన ఉండాలన్నారు

పోలింగ్ నుండి కౌంటింగ్ వరకు జరిగే ప్రతీ ప్రక్రియ పైన సమగ్ర అవగాహన కల్పించాలన్నారు

ఎన్నికల నిర్వహణ లో విధులు నిర్వర్తించే ప్రతీ ఒక్క అధికారి తమ విధుల పట్ల జాగ్రత్త గా ఉండాలన్నారు

ఎన్నికల ప్రవర్తన నియమావళి జిల్లాలో పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు

ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు.. రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాలను తూచా తప్పకుండా అనుసరించాలన్నారు

ఈ వీసీ లో జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, అడిషనల్ ఎస్పీ మహేందర్, డీఎస్పీలు తదితరులు పాల్గొన్నారు

# జోగిపేటలో ఎమ్మార్వోలుగా
# విధులు నిర్వహించిన వారి పేర్లెవి.!

- 40 సంవత్సరాల అధికారుల పనితీరుకు..
- 19 సంవత్సరాల పనిచేసిన అధికారుల పేర్ల సూచిక బోర్డు ఓ మూలన..!
- మరి 21 సంవత్సరాలు చేసిన ఎమ్మార్వోల పేర్ల జాబితా ఎక్కడ.?






**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 26( రిపబ్లిక్ న్యూస్)**

సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణంలోని రెవెన్యూ కార్యాలయ ఆవరణలో కార్యాలయం ఏర్పాటు జరిగిన నాటి నుండి నేటి వరకు ఎమ్మార్వోలుగా ఎవరెవరు విధులు నిర్వహించారో వారి సూచిక బోర్డు ఏమైంది..! తీర చూస్తే 2006 వరకు మాత్రమే ఎమ్మార్వో అధికారులు పనిచేసినట్లు ఒక సూచిక బోర్డు ఓ మూలన దర్శనమిచ్చింది. 2006 నుంచి ఇప్పటివరకు 19 ఏళ్లు గడుస్తా ఉంది.. మరి అప్పటినుండి ప్రస్తుతం వరకు ఎంతమంది ఎమ్మార్వో లుగా విధులు నిర్వహించారు అనేది అధికారుల పేర్లు ఏవి ఆ బోర్డు ఏది.? ఇది పూర్తిగా అధికారుల నిర్లక్ష్య వైఫల్యమే కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుందని కార్యాలయానికి వచ్చే బాధితులు చెబుతున్న పరిస్థితి. ఇప్పటికైనా నిద్ర మత్తు వదిలి అధికారులు యధావిధిగా ఉన్న స్థానంలో ప్రతి ఒక్కరి పేరు ఉన్న సూచిక బోర్డును కార్యాలయంలో ఉంచాలని కార్యాలయానికి వచ్చే బాధితులు కోరుతున్నారు. ఎంతైనా జిల్లా కలెక్టర్ అమ్మ ఈ అధికారులపై కలెక్టరమ్మ అని వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## మెదక్ కలెక్టరేట్ లో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా

### -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.




**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 26( రిపబ్లిక్ న్యూస్)**

రాజ్యాంగ దినోత్సవం ప్రాధాన్యతను వివరించి అధికారులు, సిబ్బంది భారత రాజ్యాంగం పీఠికను ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్య భావాలకు అనుగుణంగా నడుచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, ప్రజాసేవలో నిబద్ధతతో ఉండాలని సూచించారు. కుల, మత, జాతీ, వర్ణ వివక్ష లేకుండా ప్రతి పౌరునికి సామాజిక, ఆర్థిక, రాజకీయ సమన్యాయం అందించడమే భారత రాజ్యాంగం లక్ష్యమన్నారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులతో పాటు విధులు, బాధ్యతలు కూడా పౌరులు గుర్తెరిగి రాజ్యాంగం పరిరక్షణకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, కలెక్టరేట్ ఏ.వో యూనస్ , కలెక్టరేట్ పర్యవేక్షకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ దినోత్సవం రోజు అంబేద్కర్ గారిని స్మరించుకొని నిశ్చితార్థం జరుపుకున్న నూతన జంట

**మల్లాపూర్ నవంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్)**

భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని దాన్ని రూపొందించిన మహానీయుడు బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ ను స్మరించుకుంటూ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం నిశ్చితార్థం జరుపుకున్న నూతన జంట పేట ప్రభాస్ - అను లను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఇంత గొప్ప ఆలోచనతో నిర్ణయం తీసుకున్న ఆ యువజంటను వేడుకలో పాల్గొన్న ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలని దీవించారు.బుధవారం మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామంలో కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద సంవిధాన్ దివస్ లో బాగంగా కోరుట్ల కు చెందిన తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ - సుకన్యల కుమారుడు పేట ప్రభాస్ విన్ ముత్యం పేట గ్రామానికి చెందిన



సుద్దాల నాగయ్య - లక్ష్మి ల కూతురు అను వీరిద్దరూ నూతన జంట రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ మహానీయుని దీవేనలు పొందాలనే నిర్ణయం తీసుకొని దాన్ని పాటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ఔన్నత్యాన్ని దశదిశలా విస్తరించిన అంబేద్కరుడే మాకు ఆదర్శం అంటూ దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహానీయుడు అని తనకు ఎన్నో అవకాశాలు వచ్చిన దేశ శ్రేయస్సే ముఖ్యమనుకున్న విశ్వజ్ఞానుడు తాను భారత రాజ్యాంగం రాయడం వల్లే దేశ పౌరులుగా మనం ఇంతటి స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవిస్తున్నామని ఇంత గొప్ప రాజ్యాంగ దినోత్సవం రోజున మేము నిశ్చితార్థం చేసుకోవడం గర్వంగా ఉందని తమ ఆనందాన్ని వ్యక్త పరిచారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘాలు, ప్రజాసంఘాలు, ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ నాయకులు వుయ్యాల నర్సయ్య, బలిజ రాజరెడ్డి, ఆకుల హన్మాండ్లు, ఎళిశెట్టి గంగారెడ్డి, ఇట్యాల రాజేందర్, కట్కూరి మల్లేష్, పెడిమల్ల రాజు, చెట్ పల్లి లక్ష్మణ్, యాటం అరుణ్, ఎస్ రాజయ్య, దికొండ మురళి, చిట్యాల లచ్చయ్య, రాజయ్య, రాజేష్ ,సుద్దాల ఆశయ్య, బాబులు, రాజ్ కుమార్, రంజీత్, రఘు, ఈశ్వర్, శ్రీనివాస్, విజయ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రచనా కమిటీ చైర్మన్ జోగిపేటలో రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది.

### ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓయు జెఏసి- PhD స్కాలర్



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 26( రిపబ్లిక్ న్యూస్)**

మందాల భాస్కర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం గొప్పతనాన్ని కీర్తించాడు. ఓటు అనే ఆయుధాన్ని పేదవాడికి, దనవంతుడికి సమానమే అని కొనియాడుతూ విద్యా వైద్యా రంగాలలో సమాన అవకాశాలు కల్పించడం మరియు కార్మికులకు పని గంటలను కూడా రాజ్యాంగంలో పొందుపర్చారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాంధాల భాస్కర్ మరియు జిల్లా అధ్యక్షులు ఆందోల్ మల్లేశం మరియు ఇఫ్లు విద్యార్థి బానుతేజ మరియు జిల్లా విజిలెన్స్ మానీటరింగ్ కమిటి మెంబర్ బహుజన ప్రసాద్ మరియు నియోజకవర్గం అధ్యక్షులు కరుణాకర్, జిల్లా నాయకులు దీనా భాంధవ్, మొగులయ్య, ఎంపీటీసీ రాజు, దుర్గయ్య,పట్టణ అధ్యక్షులు పెండా గోపాల్, పద్మారావు, పోచయ్య, వేణుగోపాల్ సార్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# మీ ఒక్క ఓటు విలువ..
# మీ కుటుంబం ఐదేళ్ల భవిష్యత్తుతో సమానం.

**మల్లాపూర్ నవంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్)**

మీ ఒక్క ఓటు విలువ.. మీ కుటుంబం ఐదేళ్ల భవిష్యత్తుతో సమానం. మీ ఓటుని అమ్ముకుంటే.. మీ ఊరి భవిష్యత్తుని మీరే అమ్మేసినట్లవుతుంది. పంచాయతీ ఎన్నికలు కేవలం పదవుల కోసం జరిగే యుద్ధాలు కావు. అవి.. ఊరి భవిష్యత్తుని, ప్రజల జీవితాలని పదిలంగా ఉంచడానికి జరిగే ధర్మపోరాటం. మీ ఓటుతో.. లూటీ చేసే వారిని పక్కన పెట్టి, డ్యూటీ చేసే వారికి అవకాశం ఇవ్వండి. బాగుపడదామని రాజకీయాల్లోకి వచ్చిన వాళ్లకు కాదు....బాగు చేద్దామని బలంగా నిలబడినోళ్ల వైపు నిలవాలి! అప్పుడే ఎన్నికలకు ఓ అర్థం ఉంటుంది. సర్పంచ్ గా గెలిచినోళ్లకి బాధ్యత తెలుస్తుంది. కులం, బలం, వ్యక్తిగత విద్వేషాలను పక్కనపెట్టి.. కేవలం గ్రామాభివృద్ధి ఏకైక ఎజెండానే ముఖ్యమని ఆలోచించండి. ఏ అభ్యర్థి అయితే.. గ్రామానికి నిజాయితీగా సేవ చేస్తారో.. వారినే ఎన్నుకోండి. ఊరు స్వరూపాన్ని మార్చే శక్తి మీ చేతిలోనే ఉంది. మీ ఓటుతో.. ఊరు రాతను మార్చండి. సమాజంలో ఎలాంటి ఎన్నికలైనా ముఖ్యమే. అవి మన రాష్ట్ర, దేశ భవిష్యత్తుని నిర్ణయిస్తాయ్.కానీ ముఖ్యంగా... మన నిత్య జీవితాన్ని, మనం నివసించే ప్రాంతాన్ని నేరుగా ప్రభావితం చేసేవి పంచాయతి ఎన్నికలే. ఈ ఎన్నికలే గ్రామాభివృద్ధికి తొలి మెట్టు. అందువల్ల రాబోయే ఎన్నికలలో గ్రామీణ ఓటర్లు తీసుకునే నిర్ణయం ఎంతో ఆలోచనాత్మకంగా ఉండాలి. ప్రతినిత్యం నిబంధనలు తుంగలో తొక్కుతూ నియంతల ప్రవర్తించే నాయకులు బలపర్చిన అభ్యర్థిని ఎన్నుకుంటారో లేక, పచ్చని పల్లెల్లో ప్రశాంతమైన వాతావరణంలో పగలు, ప్రతీకారలు లేకుండా పనిచేసే నాయకులు బలపర్చిన అభ్యర్థిని ఎన్నుకుంటారో అది మీ ఇష్టం. ప్రలోభాలకు లొంగకండి. పల్లె ప్రగతిని కుంటు పడనీయకండి.



వ్యాసకర్త బండారి వెంకటేష్
రిపబ్లిక్ న్యూస్ రిపోర్టర్ మల్లాపూర్ మండలం

## ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో సమస్యలుంటే 9666234383 ను సంప్రదించాలి: జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

### -కలెక్టరేట్ లో మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ సహాయ కేంద్రం ఏర్పాటు

**రాయికల్ పట్టణం, నవంబర్ 26,( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లాలో పంచాయతీ ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ లో మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ మరియు సహాయ కేంద్రంను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రారంభించారు.జగిత్యాల జిల్లాలో మూడు విడతల్లో ఎన్నికలు జరుగుతాయని, ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ఏవైనా సమస్యలుంటే టోల్ ఫ్రీ నెంబర్ : 9666234383 ను సంప్రదించాలని 24 గంటల సేవల కొరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.జిల్లా నోడల్ అధికారులుగాజిల్లా సంక్షేమ శాఖ అధికారి బి. నరేష్, జిల్లా పౌరసంబంధాల అధికారి పి. నరేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి. భాస్కర్ లను నియమించారని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా నోడల్ ఆఫీసర్లు బి. నరేష్, పి. నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగమే సర్వోన్నతం

## అంబేద్కర్ మేధో తపస్సు ఫలితమే భారత రాజ్యాంగం. -బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చందు





మదనపల్లి 26,నవంబర్(రిపబ్లిక్ న్యూస్)
1858 నుంచి 1947 వరకూ బ్రిటిష్ వాళ్ళు మన దేశాన్ని పరిపాలించి తరువాత 1947 %August% 15 న మన దేశానికి స్వాతంత్రం తరువాత రాజ్యాంగ ముసాయిదా కమిటీ వేసి ఆ కమిటీకి %Dr B.R% అంబేద్కర్ గారిని చైర్మన్ గా నియమించారని ఓకే జనసేన రాష్ట్ర అధ్యక్షుడు తెలియజేశారు. వీరి అధ్యక్షతన మదనపల్లి మహిళా డిగ్రీ కళాశాల నందు 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఉత్సవంలో వీరు మాట్లాడుతూ...అంబేద్కర్ గారు మన బారత లిరాజ్యాంగంను రాయడనికి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందని,అమెరికా రాజ్యాంగంలో కెవలం 7 ఆర్టికల్స్ ఉన్నయ్. మొత్తం మన బారత రాజ్యాంగంలో 395 ఆర్టికల్స్ 12 షెడ్యూల్లు ఉన్నాయి. ప్రప%శీ%చంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగంమనదని కొనియాడారు.లిభారత దేశ రాజ్యాంగం మన దేశానికి పవిత్ర గ్రంథం. దేశభక్తి గురించి, నినాదాల గురించి, స్వేచ్ఛ గురించి ఎన్నిరకాల అభిప్రాయాలున్నా- అన్నింటికీ రాజ్యాంగమే ఆదర్శం.... భారతీయుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది కాబట్టే రాజ్యాంగం అంటే అందరికీ అంత గౌరవం....అలాంటి రాజ్యాంగానికి కర్తకర్మ అన్నీ అంబేద్కరే కావడం మన అందరి అదృష్టమని మనం గర్వించదగ్గ విషయమని మీరు తెలియజేశారు.

కళాశాల ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ...
స్వతంత్ర భారతదేశం భవిష్యత్ కు దిక్సూచిగా తన ఆత్మనే రాజ్యాంగ గ్రంథంగా రాసుకున్నారు అంబేద్కరని భారతజాతికి ఆయన ఇచ్చిన ఈ బహుమతి మతాలు, కులాలు, వర్గాలన్నిటినీ ఏకంగా చేసింది. ఏతేడా లేకుండా ప్రతి పౌరుడికీ సమానమైన గుర్తింపు ఇచ్చింది. అందుకే అంబేద్కర్ అందరివాడయ్యారని వీరు ఉద్ఘాటించారు.
మనదేశంలోని రకరకాల సమాజాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందో చాలా ముందుగానే అంచనా వేసి, వాటికి పరిష్కారాలు చూపించేలా రాజ్యాంగ రచన చేసిన మేధావి అంబేద్కర్ గారని వీరు తెలిపారు.
లిదేశంలో పటిష్ఠమైన వ్యవస్థల్ని నిర్మించేలా రాజ్యాంగంలో నిర్దేశించారు అంబేద్కర్. ఏ వ్యవస్థ తప్పు చేసినా మరో వ్యవస్థ దాన్ని సరిదిద్దేలా అద్భుతమైన నిర్మాణాన్ని ఏర్పాటు చేశారు. ఏ వర్గాన్నీ పాలకులు నిర్లక్ష్యం చేసే అవకాశం లేకుండా చేశారు. పాలకులు దారితప్పితే ప్రజలు ప్రశ్నించే హక్కు ఇచ్చారు. హక్కులతో పాటు ప్రభుత్వాలను గైడ్ చేసేలా ఆదేశిక సూత్రాలను ఇచ్చారు. మనకంటే చాలా ముందుగా రాజ్యాంగం రాసుకున్న అమెరికా వ్యవస్థ కూడా కొన్ని సమస్యలకు పరిష్కారం చూపించలేకపోయింది.... కొన్ని పరిష్కారం లేని సమస్యల్ని సృష్టించింది. కానీ మన రాజ్యాంగం భవిష్యత్ ను చాలా ముందుగా ఊహించి పరిష్కారాలు చూపేలా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారు రచించారని వీరు కొనియాడారు. భారత రాజ్యాంగ పీఠికను పెద్ద ఎత్తున బ్యానర్ వేసి విద్యార్థులచే రాజ్యాంగ పీఠిక ప్రమాణం చేయించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ...
కొన్ని దేశాల్లో పన్ను కట్టేవాళ్లే ఓటర్లు. కొన్ని దేశాల్లో ఇంకొన్ని అర్హతలున్నవాళ్లకే ఓటు. వాటన్నిటికీ భిన్నంగా- దేశంలో ప్రజలందరికీ ఓటు హక్కు కల్పించారు





అంబేద్కర్. టాటా, బిర్లా అయినా- రోజు కూలీ అయినా ఓటుకు ఒకటే విలువ. ఇదే అంబేద్కర్ ప్రతిపాదించిన అసలైన ప్రజాస్వామిక సిద్ధాంతం అవలంబించారని మీఅవలంబించారని వీరు తెలిపారు.
దేశంలో మత, కుల, లింగ వివక్ష లేకుండా అందరూ సమానంగా జీవించే స్వేచ్ఛనిస్తూ దాన్ని రాజ్యాంగబద్ధం చేశారు బాబా సాహెబ్. అర్టికల్స్ 14, 15, 16లలో సమానత్వ హక్కులు కల్పించారు. ఇవే దశాబ్దాలుగా దేశంలో మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రక్షణకవచాలుగా నిలుస్తున్నాయని కొనియాడారు.

# వన్నెకుల క్షత్రియ డైరెక్టర్ భూపతి విద్యుత్ షాక్ ఘటనలో దుర్మరణం



**రామకుప్పం, 26,నవంబర్(రిపబ్లిక్ న్యూస్)**
రామకుప్పం మండలం, వీర్నమల గ్రామానికి చెందిన రాష్ట్ర వన్నెకుల క్షత్రియ డైరెక్టర్ భూపతి బుధవారం విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. రామకుప్పం మండల తెలుగు దేశం పార్టీ యువ నాయకులు, మృదు స్వభావి అందరినీ ఆప్యాయంగా పలకరించే రాష్ట్ర వన్నెకుల క్షత్రియ డైరెక్టర్ భూపతి గారు విద్యుత్ షాక్ గురై మరణించడం ఎంతో లివిచారకరం వారి ఆత్మకు శాంతి చేసురాలని తెలియజేస్తూ,
టిడిపి ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పార్టీ కోసం ఎంతగానో భూపతి కష్టపడ్డాడని దీనిని పార్టీ గుర్తించి రాష్ట్రస్థాయి డైరెక్టర్గా నియమించింది అని ఆ పార్టీ నాయకులు తెలిపారు ఆయన మృతికి సంతాపం తెలిపారు.

# ఐసిడిఎస్ కార్యాలయం లో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు.



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 26)**
ఈ రోజు " స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ" కార్యాలయం నందు " రాజ్యాంగ దినోత్సవం" వేడుకలను ఘనంగా నిర్వహించటం జరిగింది.... ఈ సందర్భంగా రాజ్యాంగ అమలులో భాగంగా " న్యాయాన్ని, సమానత్వాన్ని, సౌభ్రాతృత్వాన్ని దేశ ప్రజలు పాటించాలని ప్రతిజ్ఞ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సతీశ్ సార్, సురేష్ రెడ్డి సార్, బాలు సార్, డీసీపీయు సిబ్బంది, చైల్డ్ హెల్ప్ లైన్ -1098 సిబ్బంది సుంకన్న మొదలగు వారు పాల్గొన్నారు.

# అంబేద్కర్ గారి తపస్సు తో పుట్టిన ప్రజా ధర్మ గ్రంథం-భారత రాజ్యాంగం

## అంబేద్కర్ దృఢ నిశ్చయానికి నిదర్శనమే-భారత రాజ్యాంగం- కుప్పం నియోజకవర్గ దళిత గిరిజన ప్రజాసంఘాలు.





**కుప్పం టౌన్ ప్రతినిధి,26 నవంబర్ (రిపబ్లిక్ న్యూస్)**
76వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కుప్పం నియోజకవర్గంలోని దళిత గిరిజన ప్రజా సంఘాల నాయకులు పాల్గొని నిలువెత్తు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ...1858 నుంచి 1947 వరకూ బ్రిటిష్ వాళ్ళు మన దేశాన్ని పరిపాలించి తరువాత 1947 %August% 15 న మన దేశానికి స్వాతంత్రం తరువాత రాజ్యాంగ ముసాయిదా కమిటీ వేసి ఆ కమిటీకి %Dr B.R% అంబేద్కర్ గారిని చైర్మన్ గా నియమించారు.అంబేద్కర్ గారు మన బారత లిరాజ్యాంగంను రాయడనికి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందని,
అమెరికా రాజ్యాంగం లో కెవలం 7 ఆర్టికల్స్ ఉన్నయ్. మొత్తం మన బారత రాజ్యాంగం లో 395 ఆర్టికల్స్ 12 షెడ్యూల్లు ఉన్నాయి.
ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం మనదని కొనియాడారు.
లిభారత దేశ రాజ్యాంగం మన దేశానికి పవిత్ర గ్రంథం. దేశభక్తి గురించి, నినాదాల గురించి, స్వేచ్ఛ గురించి ఎన్నిరకాల అభిప్రాయాలున్నా అన్నింటికీ రాజ్యాంగమే ఆదర్శం.... భారతీయుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది కాబట్టే రాజ్యాంగం అంటే అందరికీ అంత గౌరవం....అలాంటి రాజ్యాంగానికి కర్తకర్మ అన్నీ అంబేద్కరే కావడం మన అందరి అదృష్టమని మనం గర్వించదగ్గ విషయమని మీరు తెలియజేశారు.
స్వతంత్ర భారతదేశం భవిష్యత్ కు దిక్సూచిగా తన ఆత్మనే రాజ్యాంగ గ్రంథంగా రాసుకున్నారు అంబేద్కరని భారతజాతికి ఆయన ఇచ్చిన ఈ బహుమతి మతాలు, కులాలు, వర్గాలన్నిటినీ ఏకంగా చేసింది. ఏతేడా లేకుండా ప్రతి పౌరుడికీ సమానమైన గుర్తింపు ఇచ్చింది. అందుకే అంబేద్కర్ అందరివాడయ్యారు.
మనదేశంలోని రకరకాల సమాజాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందో చాలా ముందుగానే అంచనా వేసి, వాటికి పరిష్కారాలు చూపించేలా రాజ్యాంగ రచన చేసిన మేధావి అంబేద్కర్ గారు
లిదేశంలో పటిష్ఠమైన వ్యవస్థల్ని నిర్మించేలా రాజ్యాంగంలో నిర్దేశించారు అంబేద్కర్. ఏ వ్యవస్థ తప్పు చేసినా మరో వ్యవస్థ దాన్ని సరిదిద్దేలా అద్భుతమైన నిర్మాణాన్ని ఏర్పాటు చేశారు. ఏ వర్గాన్నీ పాలకులు నిర్లక్ష్యం చేసే అవకాశం లేకుండా చేశారు. పాలకులు దారితప్పితే ప్రజలు ప్రశ్నించే హక్కు ఇచ్చారు. హక్కులతో పాటు ప్రభుత్వాలను గైడ్ చేసేలా ఆదేశిక సూత్రాలను ఇచ్చారు. మనకంటే చాలా ముందుగా రాజ్యాంగం రాసుకున్న అమెరికా వ్యవస్థ కూడా కొన్ని సమస్యలకు పరిష్కారం చూపించలేకపోయింది.... కొన్ని పరిష్కారం లేని సమస్యల్ని సృష్టించింది. కానీ మన రాజ్యాంగం భవిష్యత్ ను చాలా ముందుగా ఊహించి పరిష్కారాలు చూపేలా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారు రచించారు.

కొన్ని దేశాల్లో పన్ను కట్టేవాళ్లే ఓటర్లు. కొన్ని దేశాల్లో ఇంకొన్ని అర్హతలున్నవాళ్లకే ఓటు. వాటన్నిటికీ భిన్నంగా దేశంలో ప్రజలందరికీ ఓటు హక్కు కల్పించారు అంబేద్కర్.
టాటా, బిర్లా అయినా రోజు కూలీ అయినా ఓటుకు ఒకటే విలువ. ఇదే అంబేద్కర్ ప్రతిపాదించిన అసలైన ప్రజాస్వామిక సిద్ధాంతం అవలంబించారని మీఅవలంబించారని వీరు తెలిపారు.
దేశంలో మత, కుల, లింగ వివక్ష లేకుండా అందరూ సమానంగా జీవించే స్వేచ్ఛనిస్తూ దాన్ని రాజ్యాంగబద్ధం చేశారు బాబా సాహెబ్. అర్టికల్స్ 14, 15, 16లలో సమానత్వ హక్కులు కల్పించారు. ఇవే దశాబ్దాలుగా దేశంలో మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రక్షణకవచాలుగా నిలుస్తున్నాయని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో అల్ ఇండియా బంజారా సేన సంఘ్ నాయకులు రావినాయక్, దళిత నాయకులు దేవరాజ్,బహుజన సేన జిల్లా నాయకులు బుర్ర సతీష్, శివకుమార్, భారతీయ అంబేద్కర్ సేన - (బాస్) నాయకులు బాలకృష్ణ, నాగభూషణం, మంజునాథ్, %MRPS% నాయకులు మురుగేష్ మరియు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలులో మూడు రోజుల ఏటీ ఎల్ వర్క్‌షాప్ విజయవంతం





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 26)**
కర్నూలు జిల్లా విద్యా అధికారి ఎస్ .స్యామ్యూల్ పాల్ ఆదేశాల మేరకు, అటల్ ఇన్నోవేషన్ మిషన్ ( ఏఐఎం%-%నీతి ఆయోగ్), సమగ్ర శిక్ష మరియు విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన జిల్లా స్థాయి అటల్ టింకరింగ్ ల్యాబ్ (ఏటీఎల్) మూడు రోజుల వర్క్‌షాప్ విజయవంతంగా పూర్తయింది. ఈ శిక్షణ ముగింపు కార్యక్రమం కర్నూలు జి జి హెచ్ హై స్కూల్, కింగ్స్ మార్కెట్‌లో జరిగింది. కార్యక్రమానికి సాంకేతిక భాగస్వామ్యంగా హైదరాబాద్‌కు చెందిన సివ్‌ట్రానిక్స్ సంస్థ సేవలు అందించింది.ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈఓ ఎస్. స్యామ్యూల్ పాల్ శిక్షణ పూర్తిచేసుకున్న హెడ్‌మాస్టర్లు, టీచర్లకు సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, " ఏఐఎం, సమగ్ర శిక్ష, విద్యాశాఖ కలిసి ఏటిఎల్ ల్యాబ్‌లు ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సమస్య పరిష్కార నైపుణ్యాలు, సృజనాత్మక ఆలోచనలను పెంపొందిస్తున్నాయి. ఈ శిక్షణ టీచర్లు విద్యార్థులను టెక్నాలజీ ఆధారిత భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసే సామర్థ్యాన్ని పెంచుతుంది" అని తెలిపారు.కార్యక్రమంలో కర్నూలు రూరల్ ఎంఈఓ శ్రీమతి ఈశ్వరమ్మ బాయి, అర్బన్ ఎంఈఓ శ్రీ అబ్దుల్ రెహ్మాన్, డిసిఓ శ్రీమతి రంగమ్మ, హబ్ ఏటిఎల్ ఇన్‌చార్జ్ శ్రీమతి అనిత పాల్గొన్నారు. వీరు గ్రామీణ మరియు పట్టణ ఏటిఎల్ ల్యాబ్‌ల ప్రాముఖ్యత, విద్యార్థుల్లో ఇన్నోవేషన్ భావన పెంపు, ఏటిఎల్ కార్యకలాపాల సమయపాలన, హబ్ స్థాయి మెంటరింగ్ గురించి వివరించారు.మూడు రోజుల ఈ శిక్షణలో ఏటీఎల్ ల్యాబ్ నిర్వహణ, విద్యార్థుల ప్రాజెక్టుల రూపకల్పన, భద్రతా ప్రమాణాలు, ఎలక్ట్రానిక్ కిట్ల వినియోగం, ఏటిఎల్ డాక్యుమెంటేషన్, ప్రాజెక్ట్ ఆధారిత నేర్పు వంటి అంశాలపై లోతైన శిక్షణ అందించబడింది. సివ్‌ట్రానిక్స్ సంస్థ ప్రాక్టికల్ డెమోలు, నమూనా ప్రాజెక్టులు, సాంకేతిక మద్దతు అందించింది.ఈ కార్యక్రమంలో జిల్లా శిక్షణ బృందం, ఏటిఎల్ ఇన్‌చార్జీలు, హెడ్‌మాస్టర్లు మరియు టీచర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# "జనసేన పార్టీ కార్యాలయంలో 76వ భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించిన సామినేని ఉదయభాను"



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ: విఖ్యాత నాయకులు డా.బి.ఆర్. అంబేద్కర్ ఆత్మీయ త్యాగాల ఫలితంగా దేశానికి లభించిన భారత రాజ్యాంగాన్ని 76వ సంవత్సరంలో జరుపుకునే సందర్భంలో, ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం వేడుకలు నిర్వహించబడ్డాయి.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఆయన, భారత రత్న డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, "మన దేశంలో అనేక కులాలు, మతాలు, జాతులు కలిసి జీవిస్తున్నాయి. ఇది భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని సూచిస్తుంది. అంబేద్కర్ కృషి వల్ల మనకు ఒక సమగ్ర, శక్తివంతమైన రాజ్యాంగం లభించింది" అని ఆయన చెప్పారు.
"ప్రతి భారతీయుడికి గర్వకారణమైన ఈ రోజు, రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. ఇది భారతదేశానికి ఒక దిక్సూచి వంటిది" అని సామినేని మరింతవివరించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా, నగర, డివిజన్ జనసేన పార్టీ నాయకులు, వీరమహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, వేడుకకు విజయం సాధించారు.

# ఘనంగా 76రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

## ఏఐ ఎస్ ఎస్ డి రాష్ట్ర ఉప అధ్యక్షులు దళిత రత్న సాయమొల్ల నర్సింగ్ రాజ్



**నవంబర్ 26హత్నూర ప్రతినిధి రిపబ్లిక్:**
హత్నూరా మండలం గుండ్ల మాచ్ నూర్ గ్రామంలో రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని ఏ ఐ ఎస్ ఎస్ డి ఆధ్వర్యంలోనవంబర్ 26 బుధవారం రోజు ఉదయం 10:00గంటలకు అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించిన దళిత రత్న సాయమొల్ల నర్సింగ్ రాజ్ రాష్ట్ర ఉపా అధ్యక్షులు మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగం ఆమోదం ద్వారా దేశ ప్రజలకు రాజకీయ పరిపాలన పరంగా అనేక హక్కులు కల్పించబడ్డాయని స్వాతంత్రానికి పూర్వం దేశ ప్రజలకు వలస పాలకుల రాజరికపు పాలకుల పాలనలో కేవలం పాలకులు చెప్పింది అమలయ్యేదని భారత రాజ్యాంగం ఆమోదం ద్వారా దేశ కోట్లాది మంది ప్రజలకు విద్యా వైద్యం సదుపాయాలు హక్కుగా పొందే అవకాశంతో పాటు అనేక పరిపాలన రాజకీయ సామాజిక ఆర్థిక హక్కులు ప్రజలకు భారత రాజ్యాంగం ఆమోదం ద్వారా రాజ్యాంగ నిర్మాత దేశ ప్రజలకు కల్పించారన్నారు భారత రాజ్యాంగం నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర మరువలేనిదని అన్నారుఈ కార్యక్రమంలోనాయకులు మాజి అధ్యక్షులు కృష్ణ గోరెమియా మహాద్ రైమన్ మన్నే శంకరయ్య అంజయ్య మాలేషం డప్పు రాజు మొండి ఎల్లేష్ మక్కల నర్సిములు తమలి యాదగిరి సుంచు శ్రీనివాస్ తదితరులు పాలుగోన్నారు

# రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాయికల్ మునిసిపల్ ఆఫిసులో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఫొటో కు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్





**రాయికల్ పట్టణం,నవంబర్ 26, ( రిపబ్లిక్ న్యూస్)**
స్వేచ్ఛ సమానత్వం సామాజిక న్యాయానికి మూలాధారమైన భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ భారత 'రాజ్యాంగ దినోత్సవం' సందర్భంగా పిలుపునిచ్చారురాజ్యాంగ వారసత్వం స్ఫూర్తిని కొనసాగిస్తూ విలువలను కాపాడుతూ సమ్మిళిత సుసంపన్నమైన ప్రగతిశీల భారతావని నిర్మాణం కోసం భిన్నత్వంలో ఏకత్వాన్ని మరింత బలోపేతం చేస్తూ ప్రజాస్వామిక స్ఫూర్తితో మనమంతా ముందుకు నడుద్దామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ అశ్విని మరో సీనియర్ అసిస్టెంట్ హరీష్ బిల్ కలెక్టర్లు సతీష్ నరేష్ సుదర్శన్ ప్రసాద్ ఎంఐఎస్ ఆపరేటర్ ప్రత్యూష కంప్యూటర్ ఆపరేటర్ శ్రీకాంత్ శ్రీను రాకేష్ జూనియర్ అసిస్టెంట్ అశోక్ సుష్మ రాజకుమార్ జూనియర్ అకౌంటెంట్ కళ్యాణ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మి జవాన్ వినయ్ లో పాల్గొన్నారు

# దాండి వారం సందర్భంగా మల్లన్న పేటలో బోనాలు





**రాయికల్ పట్టణం,నవంబర్ 26, ( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్న పేట (దొంగ మల్లన్న) మల్లికార్జున స్వామి దేవాలయం జాతరలో భాగంగా దండి వారం సందర్భంగా బోనాలు పెద్ద ఎత్తున మహిళలు తీశారుఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండర్ ట్రస్టీ కొండూరి శంతయ్య ఈఓ ఎం విక్రమ్, పూజారి రాజేందర్ జగిత్యాల డీఎస్పీ డి రఘుచందర్ సి ఐ లు ఎ రాం నర్సింహా రెడ్డి నీలం రవి ఎస్సైలు ఎం కృష్ణ సాగర్ రెడ్డి, పి ఉదయ్ కుమార్ జి మహేష్, జి సతీష్ , పోలీస్ సిబ్బంది మరియు దేవాదాయ శాఖ సిబ్బంది: పెడివెల్లి నర్సయ్య, కే రాజేందర్, జిఆది కేశవ్, జి గంగాధర్ మరియు గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# చేర్ల కొండాపూర్కు ఇందిరమ్మ ఇండ్లు రెండో విడతలో రెండు ఇండ్లు మంజూరు

## - చెర్ల కొండాపూర్ మాజీ సర్పంచ్ అల్లకొండ సుదర్శన్



**రాయికల్ పట్టణం,నవంబర్ 26( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం చేర్లకొండపూర్ గ్రామానికి రెండో విడతలో రెండు ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని మాజీ గ్రామ సర్పంచ్ అల్లా కొండా సుదర్శన్ తెలిపారు
రాయికల్ శివాజీ గార్డెన్లో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దువాకరాధా పల్లికొండా లక్ష్మి లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరి ప్రొసీడింగ్ లు ఇచ్చారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ స్థలము ఉన్న వారు రాయికల్ మండల ప్రజా పరిషత్ లో అప్లికేషన్లు ఇచ్చుకోవచ్చని తప్పనిసరిగా ఇందిరమ్మఇల్లు ఇస్తామని ఆయన అన్నారు
ఈ కార్యక్రమంలో చెర్ల కొండాపూర్ దేవుని రవి రాయికల్ మున్సిపల్ మాజీ చైర్మన్ మోర హనుమాన్లు రాయికల్ సింగల్ విండో అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి బోర్నాపల్లి కోల శ్రీనువష్ కృష్ణంపేట సిరుపురం సత్తయ్య రాయికల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జోగినిపల్లి తిరుపతి గౌడ్ కాంగ్రెస్ రాయికల్ మండల శాఖ అధ్యక్షులు రవీందర్ రావు అల్లిపురం ముఖిద్ మైనార్టీ నాయకులు మహమ్మద్ షంషీర్ చేర్ల కొండాపూర్ గ్రామస్తులు రాయికల్ మండల నాయకులు కూడా పాల్గొన్నారు

# కట్కాపూర్ రైతుల పక్షాన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి




**రాయికల్ పట్టణం,నవంబర్ 26, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామంలో గత 5 6 రోజుల నుండి వడ్లు జోకడం లేదు అని రైతులు జీవన్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెల్లగా వెంటనే స్పందించిన జీవన్ రెడ్డి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారుఉన్నత అధికారులతో ఫోన్ లో మాట్లాడిన జీవన్ రెడ్డి గత 5 6 రోజుల నుండి వడ్లు తూకం లేకుంటే రైతుల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు అధికారుల లోపంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది అని అన్నారుజగిత్యాల జిల్లాలో ఆ ఒక్క మిల్లు తోనే సమస్య ఎందుకు వేరే మిల్లు దొరకడం లేదా అని అడిగారుతూకం ఆగిపోవడంతో కూలీలు వెళ్ళిపోయేల ఉన్నారు అవసరం అయితే వేరే మిల్లుకు అలర్ట్ చేసి అయిన తూకం కొనసాగింపు చేయాలని అధికారులకు సూచించారు

# వీరాపూర్ రాజనగరం ఆలూరు గ్రామాలను నుండి రాయికల్ మండల కేంద్రంకు బస్సు నడుపండి

## - వీరాపూర్ రాజనగర్ ఆలూరులకు బస్సు నడపండి అయాగ్రామప్రజలు



**రాయికల్ పట్టణం,నవంబర్ 26,( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలానికి దూరమవుతున్న ఆలూరు వీరాపూర్ రాజనగరం గ్రామాలకు మండల కేంద్రంతోని ఆర్టీసీ బస్సు రాక పూర్తిగా సంబంధాలు తెగిపోతున్నారు ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు ఎవరైనా ఆలూరు వీరాపూర్ రాజనగరం గ్రామ ప్రజలు రాయికల్ పట్టణానికి వచ్చుటానికి బస్సు సౌకర్యం లేదు ఎ పని అయిన మండల రెవెన్యూ ఆఫీసు మీ సేవలో పోలీస్ స్టేషన్ మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు రైతులు వెళ్తున్నన్నారు ప్రభుత్వ కార్యాలయాలు అన్ని రాయికల్ ఉన్నాయి రాయికల్ వెళ్లాలంటే బస్సులు లేక కాలి నడకన ఆటోలోనూ వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అధిక ఛార్జిలు చెల్లించి ఆటోలను తీసుకుపోవడం జరుగుతుంది అని వీరాపుర్ రాజనగరం ఆలూరు గ్రామ ప్రజలు ఆందోళన చెందారు ప్రతి ఎన్నికల్లో నాయకులు ఆలూరు వీరాపూర్ రాజనగరం గ్రామాలకు రాయికల్ మండలానికి బస్సులను ఏర్పాటు చేస్తామని చెప్పిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ ఎన్నోమార్లు రాయికల్ నుండి తప్పనిసరిగా బస్సులు నడిపించే ఏర్పాటు చేస్తామని వాగ్దానాలు చేసారు ఇంతవరకు అలాంటి బస్సులు నాడువడం లేదు ఎది ఏమైనా వీరాపూర్ ఆలూరు రాజనగరం గ్రామాలను రాయికల్ మండలానికి మండల కేంద్రానికి బస్సు నడిపించే ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి అరవింద్ జగిత్యాల డిఎం కోరుట్ల డిఎం కరీంనగర్ రిజినల్ మేనేజర్ల కు ఆలూరు రాజనగరం వీరాపూర్ గ్రామాల ప్రజలు కోరుతున్నారు

# జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజేంగి నందయ్యను రాయికల్ రేషన్ డీలర్లు సత్కరించారు



**రాయికల్ పట్టణం, నవంబర్ 26, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలరేషన్ దుకాణదారులు గాజంగి నందయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా రాయికల్ మండల్ రేషన్ డీలర్స్ అసోసియేషన్ తరపున శాలువాతొ సత్కరించారు ఈ కార్యక్రమం లో కొయ్యడ శ్రీనివాస్ పబ్బా శ్రీనివాస్ చౌడారపు రాజు చౌడారపు శ్రీధర్
శ్రీగద్దే మురలి కైరం రమణ కే.సంజీవ్ గుర్రాల హరికృష్ణ హన్మంతారావు జి కృష్ణ లు కార్యక్రమంలొ పాల్గొన్నారు

# తెలంగాణ జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికైన రామాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఏనుగంటి సాహిత్య



**రాయికల్ పట్టణం, నవంబర్ 26,( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల రామాజీపేట్ చెందిన ఎనుగంటి సాహిత్య అమోచ్యర్ కబడ్డీ రాష్ట్రస్థాయిలో డిసెంబర్ నెల రెండు నుండి నాలుగు వరకు నల్గొండ జిల్లా లో జరిగే జూనియర్ కబడ్డీ పోటీల్లో పాల్గొంటుందని ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్ వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు
విద్యార్థిని అభినందించిన ఉపాధ్యాయని ఉపాధ్యాయులు మరియు యువజన క్రీడాకారులు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు

# ట్రాఫిక్ రూల్స్ అందరూ పాటించాలి....

## రాయికల్ విస్డం విద్యార్థుల చే ట్రాఫిక్ నియమాలు, ప్రమాదాల పై అవగాహన ర్యాలీ ....

## .........అవగాహన ర్యాలీని ప్రారంభించిన ఎస్సై సుధీర్ రావు






**రాయికల్ పట్టణం,నవంబర్ 26:( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన విస్డం స్కూల్ ఒకటవ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులు ట్రాఫిక్ నియమాలు నిబంధనలుప్రమాదాల మీద రాయికల్ మండల కేంద్రం లో అవగాహన ర్యాలీ నిర్వహించారుఈ కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు ట్రాఫిక్ సిగ్నల్స్,హెల్మెట్, సీట్ బెల్ట్, వాహనాల వేగం నియంత్రణ, జీబ్రా క్రాసింగ్,రోడ్డు మలుపులు, వంతెనలు వంటి సూచికల నమూనాలను తయారు చేసి కూడలిల వద్ద ప్రదర్శించారు.రోడ్డు భద్రత, జాగ్రత్తలకు సంబందించిన నినాదాలను నినదిస్తూ ప్రజలను చైతన్య పరిచారువిద్యార్థులు ట్రాఫిక్ పోలీస్, ద్విచక్ర వాహనాలు, కార్లు, మొబైల్,వంటి వేశధారణలు వేసి,అందరి చేత ట్రాఫిక్ నియమాల ప్రతిజ్ఞ చేయించారు
ఈ అవగాహన ర్యాలీని ప్రారంభించి కార్యక్రమానికి ముఖ్య అతిధి గా పాల్గొన్న రాయికల్ ఎస్ఐ సుధీర్ రావ్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ అందరూ పాటించాలని, విద్యార్థి దశలోనే పిల్లలకు ఇలాంటి చైతన్యవంతమైన కార్యక్రమాలను నిర్వహించే విధంగా వారిని ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహణకు పోలీస్ శాఖ యొక్క సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ ఈరోజుల్లో నిత్యం జరుగతున్న రోడ్డు ప్రమాదాలు చూస్తుంటే టెక్నాలజీ పెరుగుతుందని సంతోషపడాలో,దాని వలలో పడి యువత వేగవంతమైన బైకులు, కార్లు, తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితులు అర్థం చేసుకోకుండా వారిని బెదిరించి స్థోమతకు మించిన వాహనాలు కొనుగోలు చేయించి వాటిని అతివేగంగా నడిపి ఎంతో మంది ప్రాణాలను కోల్పోతున్నారుఇంకొంత మంది ఎదుటివారి ప్రాణాలను తీస్తున్నారు. దానివలన ఎన్నో కుటుంబాలకు తీరని లోటు మిగులుతుందని అన్నారు. ఆక్సిడెంట్ అంటే ఒక వ్యక్తి కాకుండా ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు ట్రాఫిక్ నియమాల మీద అవగాహన కల్పిస్తూ,అతివేగంగా వాహనాలు నడిపే వారిమీద కఠిన చర్యలు తీసుకుని, లైసెన్స్ లేని యువతకు వాహనాలు ఇచ్చేతల్లి తండ్రీ పై కేసులు నమోదు చేస్తే ఇలాంటి ప్రమాదాలను చాలా వరకు తగ్గించవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నివేదిత రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఆర్.ఓ ప్లాంట్లన్నీ పనిచేసేలా చర్యలు చేపట్టాలి

## సంక్షేమ శాఖలు ప్రణాళికా బద్ధంగా పని చేయాలి -జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





**అనంతపురము కలెక్టరేట్, నవంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):** సంక్షేమ శాఖలపై, జిల్లా విద్యా శాఖలపై సమీక్షిస్తూ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఆర్. ఓ ప్లాంట్లు అన్నీ పనిచేసేలా సత్వరమే చర్యలు తీసుకోవాలనీ విద్యా శాఖ అధికారులను,సంక్షేమ శాఖలు లక్ష్యాల మేరకు అందిపుచ్చుకునేలా ప్రణాళికా బద్ధంగా పని చేసి అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ పేర్కొన్నారు.బుధవారం స్థానిక కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం నందు సంక్షేమ, విద్యా శాఖలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.

**శిథిలావస్థలో ఉన్న గదుల్లో పిల్లలకు బోధన చేయరాదు**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా శాఖ, సమగ్ర శిక్ష అధికారులు బడిఈడు పిల్లలు అందరూ బడిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలు చాలా వరకు భర్తీ అయ్యాయని ఇంకనూ ఖాళీ ఉన్న వాటికి కలెక్టర్ సూచనల మేరకు చర్యలు తీసుకుంటామని సదరు వివరాలను రాష్ట్ర విద్యా శాఖకు పంపామని తెలిపారు. డీఈఓ, సమగ్ర శిక్ష ఎపిసి సమన్వయంతో ఎంఈఓల సమీక్ష కలసి చేయాలని, పాఠశాలల్లో ఆర్ఓ ప్లాంట్లు ఎక్కడైనా మరమ్మత్తులకు గురైన వాటిని టికెట్ రైజ్ చేసి సంబంధిత ఏజెన్సీ రిపేరు చేసేలా వారు స్పందించకుంటే నిధులు వారికి కట్ చేసి, గ్రామ పంచాయతీ సమన్వయంతో పనిచేసేలా చర్యలు సత్వరమే తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో ఇంజనీరింగ్ విభాగం పనులు, పీఎంశ్రీ సంబంధిత పెండింగ్ పనులు నాణ్యతగా చేపట్టి పూర్తి చేసి నిధులను సద్వినియోగం చేయాలని సూచించారు. స్కూల్ సేఫ్టీ ఆడిట్ చేసిన మేరకు ఎక్కువ మరమత్తులు కలిగిన, శిథిలావస్థలో ఉన్న పాఠశాల గదుల్లో పిల్లలకు బోధన చేయరాదని, ఆ మేరకు ధృవీకరించాలని తెలిపారు. పాఠశాలలో మరుగుదొడ్లు, రన్నింగ్ వాటర్ ఉండేలా చూడాలని, ఎక్కడైనా నూతనంగా మరుగుదొడ్లు అవసరమున్నట్లు గుర్తిస్తే ఆర్ డబ్ల్యుఎస్ సమన్వయంతో ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థిని విద్యార్థులు పాఠశాలల్లో నోట్ పుస్తకం నందు టీచర్ చెప్పే అంశాలు తప్పకుండా నోట్ చేసేలా చూడాలని తెలుపగా దానికి పిల్లలలో మంచి స్పందన ఉందని, విద్యా స్థాయి మెరుగుదల ఉందని అధికారులు తెలిపారు. పాఠశాలల్లో, కేజిబివీ లలో, సంక్షేమ వసతి గృహాలలో, గురుకుల పాఠశాలల్లో పాల్ ట్యాబ్ ల వినియోగ సమయం ఎక్కువగా ఉండేలా చూడాలని తద్వారా విజ్ఞానం పెరుగుతుందని, పర్యవేక్షణ, సమీక్ష ఉండాలని తెలిపారు. గిరిజన సంక్షేమ, గురుకుల పాఠశాలల్లో పాల్ ట్యాబ్ ల వినియోగం తక్కువ ఉందని దృష్టి సారించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలపై సమీక్షిస్తూ స్టాచుటరీ సమావేశాలు, కార్యక్రమాల నిర్వహణ క్రమం తప్పకుండా చేయాలని, వసతి గృహాల్లోని విద్యార్థులకు వసతి, విద్య, వారి విద్యా ప్రమాణాల మెరుగుదలకు పర్యవేక్షణ, పరిశుభ్రమైన వాతావరణం, రక్షిత మంచి నీరు ఉండాలని డయేరియా వంటి వాటికి తావివ్వరదని, మరుగుదొడ్లకు రన్నింగ్ వాటర్ ఉండేలా చూడాలని, వంట గదులను శుచిగా ఉంచాలని, మెనూ మేరకు ఆహారం నాణ్యంగా అందించాలని సూచించారు. విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయో వృద్ధుల శాఖ ద్వారా దివ్యాంగులకు కృత్రిమ అవయవ పరికరాలు అందించడం, యుడిఐడి కార్డు లేని అర్హులైన వారికి అందేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ కార్పొరేషన్ల నుండి అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సుగాలి తండాల్లోని ఎస్టీలకు ఆధార్, రేషన్ కార్డు తదితర కార్డులు అర్హత మేరకు పొంది ఉన్నారా అని ఒక హ్యాబిటేషన్ నందు సర్వే చేయాలని సూచించిన మేరకు అధికారులు సమగ్రంగా సమాచారం సేకరించాలని ఆదేశించారు. సైనిక సంక్షేమ శాఖకు సంబంధించి మాజీ సైనికుల పట్టాలకు సంబంధించి 163 ప్రతిపాదనలు నెలాఖరు నాటికి రెవెన్యూ శాఖ సిద్ధం చేయాలని, డిసెంబర్ 15 నాటికి అన్ని అనుమతులకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమీక్షలో జిల్లా విద్యా శాఖ అధికారి ప్రసాద్ బాబు, ఏపీసీ సమగ్ర శిక్ష శైలజ, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, జిల్లా బీసీ, ఎస్సీ సంక్షేమ అధికారిణి కుష్బూ కొఠారి, జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికార అధికారిణి నాగమణి, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల శాఖ అధికారి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బారెడ్డి, బిసి, ఎస్సీ, మైనార్టీ కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామకుప్పం మండల తెదేపా పార్టీ మాజీ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి కి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

-సింగసముద్రం గ్రామ పంచాయతీ తెదేపా పార్టీ అధ్యక్షులు సి.సుబ్రహ్మణ్యం

**రామకుప్పం, 26,నవంబర్ (రిపబ్లిక్ న్యూస్)**




రామకుప్పం మండలం లో పార్టీ బలపాటుకు అహర్నిశలు కృషి చేసిన నాయకుడు ఆనంద్ రెడ్డి అన్న గారికి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ప్రజల సమస్యలు పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి, కార్యకర్తలకు అండగా నిలుస్తూ టీడీపీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి చేర్చిన ఆనంద్ అన్న సేవ పార్టీ పటిష్ఠత, నాయకుల మధ్య సమన్వయం, గ్రామాల్లో పసిపిల్లల విద్య నుండి సామాన్య ప్రజల సంక్షేమం వరకు ఎన్నో కార్యక్రమాలను ముందుండి నడిపిస్తూ ఆయన చూపిన నిబద్ధత తరతరాలకు ఆదర్శంగా నిలుస్తోంది.ఆయన నాయకత్వంలో రామకుప్పం మండలంలో టీడీపీకి బలమైన ఆధారం ఏర్పడగా సందర్భంగా ఆనంద్ రెడ్డి గారు ఆరోగ్యంగా, ఆనందంగా చిరకాలం సేవలందించాలని,గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు గారి ఆశీస్సులతో ఆయనకు భవిష్యత్తులో మరిన్ని ప్రజాసేవా అవకాశాలు లభించాలి

# పెద్దాపురంలో భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా డాక్టర్ అంబేద్కర్ కు నివాళులు"

**ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు నవంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్)**



వీరులపాడు మండలం పెద్దాపురం గ్రామంలో ఈనెల 26న భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, కూటమి నేతలతో కలిసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికిపూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఆమె, రాజ్యాంగంరూపకల్పనలో అంబేద్కర్ అపూర్వ కృషి మరియు సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలకు ఇచ్చినప్రాధాన్యాన్ని గుర్తు చేశారు. "భారత రాజ్యాంగం కోట్లాది భారతీయు లకు మార్గదర్శకంగా మారిందని, అంబేద్కర్ ఆచరణాత్మక కృషి ప్రతి భారతీయునికి ప్రేరణనిచ్చే అంశంగా నిలిచిందని" ఆమె తెలిపారు. ఇందులో యువతను రాజ్యాంగ విలువలు పాటిస్తూ సమగ్ర భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమా నికి స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజాపరిషత్ సభ్యులు, గ్రామ పెద్దలు, మరియు పలు సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ నిమ్మల రాజేంద్ర కూడా ఈ వేడుకలోపాల్గొన్నారు.

# విద్యార్థుల వ్యక్తిగత అభ్యసనానికి పాల్ కార్యక్రమం

## నూతనంగా ఎంపికైన 5 పీఎంశ్రీ పాఠశాలలకు 30 ట్యాబ్‌ల చొప్పున పంపిణీ %-% జిల్లా వ్యాప్తంగా 51 పాఠశాలల్లో పాల్ విజయవంతం










**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 26)** విద్యార్థుల వ్యక్తిగత అభ్యసనాన్ని పెంపొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పీపీఎల్ (పర్సనలైజ్డ్ అడాప్టివ్ లెర్నింగ్ %-% పాల్) కార్యక్రమం కర్నూలు జిల్లాలో వేగంగా విస్తరిస్తోంది. బోధనలో ఎదురయ్యే సమస్యలను అధిగమించేందుకు ఏర్పాటు చేసిన పాల్ ల్యాబ్‌ల ద్వారా ఉపాధ్యాయులు ఆధునిక సాంకేతిక పద్ధతుల్లో పాఠాలు బోధించేందుకు శిక్షణ పొందుతున్నారు.నూతనంగా మంజూరైన ఐదు పీఎంశ్రీ పాఠశాలలకు చెందిన గణితం, తెలుగు, ఆంగ్లం ఉపాధ్యాయులతో పాటు ప్రిన్సిపాల్స్‌కు బుధవారం పెద్దపాడు ఆదర్శ పాఠశాలలో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. జిల్లాలోని 51 పాఠశాలలలో ప్రతి పాఠశాలకు 30 ట్యాబ్లు అందజేయగా, తాజా విడతలో మరో 5 పాఠశాలలకు కూడా ట్యాబ్‌ల పంపిణీ చేశారు.6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థుల అభ్యసన స్థాయిని ఆధారంగా చేసుకొని ట్యాబ్‌లోని డిజిటల్ కంటెంట్ ద్వారా పాఠాలు బోధించనున్నట్లు డీఈవో శామ్యూల్ పాల్ తెలిపారు. ఉపాధ్యాయుడు చెప్పిన పాఠం విద్యార్థికి ఎంతవరకు అర్థమైందో అంచనా వేసి, అవసరమైన చోట చిత్రాలు, వీడియోలు ఉపయోగించి వ్యక్తిగత బోధన అందించడం పాల్ కార్యక్రమం ప్రత్యేకత అన్నారు. వ్యక్తిగత సామర్థ్యాలకు అనుగుణంగా వెనుకబడిన విద్యార్థులకు ఇది గొప్ప ఉపయోగం అవుతుందని తెలిపారు.

జిల్లా నోడల్ అధికారి (పాల్) డా. వై. ధనరాజు మాట్లాడుతూ, ఇప్పటికే 51 పాఠశాలల్లో పాల్ కార్యక్రమం విజయవంతంగా సాగుతోందని, విద్యార్థుల అవగాహన సామర్థ్యం గణనీయంగా పెరుగుతోందని తెలిపారు. రీమిడియల్ కంటెంట్ ద్వారా అన్ని స్థాయిల విద్యార్థులు ప్రయోజనం పొందుతున్నారని చెప్పారు.

తరువాత డీఈవో శామ్యూల్ పాల్ అయిదు పీఎంశ్రీ పాఠశాలలకు 30 ట్యాబ్‌ల చొప్పున అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓలు పాల్గొన్నారు.

# "నందిగామ బీజేపీ కార్యాలయం లో అంబేద్కర్ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఘన నివాళి"

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్)**




నందిగామ పట్టణ బిజెపి కార్యాలయంలో ఈనెల 25వ తేదీ బుధవారం జరిగిన అంబేద్కర్ రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర బిజెపి నాయకులు, స్థానికనాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా, భారత రాజ్యాంగం రూపకల్పన చేసిన మహానుభావుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సేవలను స్మరించుకున్న వారు, ప్రజాస్వామ్య విలువలు, సమానతా, న్యాయం మరియు ఐక్యత పెంపొందించడంలో ఆయన చేసిన కృషిని ప్రశంసించారు. పట్టణ బిజెపి అధ్యక్షుడు మునగంటి కామేశ్వరరావు ఈ కార్యక్ర మాన్ని ప్రారంభించి, అంబేద్కర్ ఆలోచనలు దేశాభివృద్ధికి మార్గ దర్శకంగా నిలిచిపోతాయని అన్నారు. "ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి, దేశాభి వృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి ప్రతి రాజకీయ నాయకుడు అంబేద్కర్ మార్గంలో నడవాలి" అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:మాజీ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్యస్టేట్ కౌన్సిల్ సభ్యులుకటుకూరు సుందర్రావుకిసాన్ మూర్చ అధ్యక్షులు కొత్త సాంబశివరావుకేదార్ శర్మప్రధాన కార్యదర్శి తులసి కృష్ణమరొక ప్రధాన కార్యదర్శి మూరుమూరి శివ వెంకట్రావుసుభాని కుమారిరజియాజిఆదిలక్ష్మి తదితరులు.ఈ కార్యక్రమం ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడంలో, ఆర్థిక, సామాజిక న్యాయం ప్రోత్సహించడంలో ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది.

# రాజ్యాంగ ప్రవేశిక దినోత్సవం ఘనంగా నందిగామ మున్సిపాలిటీలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, నవంబర్ 26: (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పురపాలక సంఘం లో రాజ్యాంగ ప్రవేశిక దినోత్స వాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, మున్సిపల్ కమిషనర్ జి.లోవరాజు నేతృత్వంలో డా.బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు, ప్రతి సంవత్సరం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం (సంవిధాన్ దివస్) గా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇదే రోజును జాతీయ చట్ట దినోత్సవంగా కూడా గుర్తించి జరుపుకుంటా రని వివరించారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించగా, అది 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిందని పేర్కొన్నారు. ప్రజల్లో రాజ్యాంగంపై అవగాహన కల్పించడం, దాని విలువలను బలోపేతం చేయడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఫణి శ్రీనివాసరావు, మేనేజర్ దేవి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాయికల్ మండలంలో డాగు స్కార్డ్ తో కలప దొంగల పట్టివేత



**రాయికల్ పట్టణం, నవంబర్ 26,( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో బోర్నపల్లి చింతలూరు సెక్షన్లలో ఇటీవల అడవుల్లో కలప దొంగలు అక్రమంగా ఆరు టేకు చెట్లను నరికివేత టేక్ కలప విలువ ఒక్క లక్ష 82 వేల 494 రూపాయలు విలువ నరికి వేస్తున్న విషయం దృష్టికి రావడంతో అప్రమత్తమైన రాయికల్ ఫారెస్ట్ అధికారులు బుధవారం డాగ్స్ కార్డును తెప్పించారు. డాగ్ స్క్వార్డును అడవిలో తనిఖీలు నిర్వహించగా ఇద్దరు టేకు చెట్లను నరికేస్తున్న వ్యక్తులను పట్టుకున్నట్లు ఫారెస్ట్ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్రమంగా అడవులను నరికిన టేకు కలప దొంగలించిన డాగ్ స్కార్డు నుండి తప్పించుకోలేరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టి భూమేష్. డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ పద్మ. సెక్షన్ ఆఫీసర్ మల్లన్న. విజయ్ కుమార్. బీట్ ఆఫీసర్ రత్నాకర్. బేస్ క్యాంపు వాచర్ బాపూరావు. జన్నారం ట్యాగ్ స్కాడ్ బీట్ ఆఫీసర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.